AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
15th Anniversary

epaper.aakshitha.com

akshithanews | akshithatelugudaily

సంపుటి : 15 సంచిక : 20 | శనివారం 19, అక్టోబర్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00







# స్కిల్ వర్శిటీకి అదానీ రూ.100 కోట్ల విరాళం

- వందకోట్ల చెక్కును స్వయంగా అందించిన ఆదానీ
- హైదరాబాద్‌లో సిఎం రేవంత్‌ను కలిసి అందచేత

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అదానీ గ్రూప్ భారీ విరాళం ప్రకటించింది. అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ శుక్రవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి రూ.100 కోట్ల చెక్కును అందజేశారు. సీఎస్ శాంతి కుమారి, పురపాలక ముఖ్యకార్యదర్శి దానకిశోర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. యువతకు నైపుణ్యాలు నేర్పించేలా రంగారెడ్డి జిల్లాలో ముచ్చర్లలోని బేగరికంచెలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఈ వర్సిటీకి శంకుస్థాపన చేశారు. దీనికి మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రాను ఛైర్మన్‌గా నియమించారు. 17 రకాల కోర్సుల్లో యువతకు శిక్షణ ఇచ్చి ప్రైవేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. ఏటా లక్షమందికి శిక్షణ ఇచ్చేలా రాబోయే కాలంలో ఈ వర్సిటీని విస్తరించనున్నారు. బేగరికంచెలో సొంత భవనం పూర్తయ్యే వరకు గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా భవనంలో వర్సిటీ కార్యకలాపాలు కొనసాగనున్నాయి. ఈ ఏడాది నుంచే ప్రవేశాలు కల్పించే ఉద్దేశంతో ఇప్పటికే దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. నవంబరు 4వ తేదీ నుంచి స్కిల్ యూనివర్సిటీలో కోర్సులు ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతానికి ప్రాధాన్యం ఉన్న ఆరు కోర్సులతో మొదలుపెట్టి క్రమంగా కోర్సులను పెంచనున్నారు. ఈ వర్సిటీకి ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్‌మహీంద్రా ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. 100 కోట్లను విరాళంగా ఇచ్చారు.






## అపరిచితుడిలా మాట్లాడుతున్న రేవంత్

మూసీపై రోజుకో మాటతో ప్రజల్లో గందరగోళం
మూసీని మురికికూపంగా చేసిన ఘనత కాంగ్రెస్‌దే
మూసీలో వరదలు వచ్చినా.. నీళ్లు నిలిచే ప్రసక్తే లేదు
పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన కెటిఆర్

2



## మూసీపై సిఎం రేవంత్ వ్యాఖ్యలు అర్థరహితం

- చర్చకు తాము సిద్ధంగా ఉన్నామన్న హరీష్ రావు
- మల్లన్నసాగర్ బాధితులకు మంచి ప్యాకేజీ ఇచ్చామని వెల్లడి

పేజీ 2

మూసీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. సీఎం రేవంత్ సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.



## ఉస్మానియా విసిగా కుమార్

తెలుగు వర్సిటీ విసిగా నిత్యానందరావు
ఉత్తర్వులు జారీ చేసిన గవర్నర్

వార్త 2లో



## మూసీ పునరావాస మహిళా సంఘాలకు చేయూత

రూ.3.44కోట్ల నగదు చెక్కులు పంపిణీ
వారికి అండగా ఉంటామన్న మంత్రి మంత్రి సీతక్క

పేజీ 2



## యదాతథంగా గ్రూప్-1 మెయిన్స్ ఎగ్జామ్

సింగిల్ బెంచ్ తీర్పును సమర్థించిన డివిజన్ బెంచ్
వాయిదా కోరుతూ వేసిన పిటిషన్ల డిస్మిస్
సుప్రీంను ఆశ్రయించిన పలువురు అభ్యర్థులు

వార్త 2లో

## రేవంత్ కుర్చీకి ఎసరు!

- హైడ్రా, మూసీ, గ్రూప్-1 విషయాల్లో జాగ్రత్త
- కేంద్రమంత్రి బండి సంజయ్ సచలన వ్యాఖ్యలు

సిఎం రేవంత్ కుర్చీకి ఎసరు పెడుతున్నారు..హైడ్రా, మూసీ, గ్రూప్-1 విషయాల్లో జాగ్రత్త పడాలి..అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ సచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌ను పదవి నుంచి దింపేందుకు కాంగ్రెస్‌లోని కొందరు మంత్రులు ప్రయత్నిస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.



2

## యాదగిరిగుట్టలో భక్తులకు సౌకర్యాలు మెరుగు

మంత్రి కొండా సురేఖ వెల్లడి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

యాదగిరిగుట్టలో భక్తుల సౌకర్యార్థం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకున్నామని మంత్రి కొండా సురేఖ అ న్నారు. ఆలయంలో 14చోట్ల మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశామని తెలిపారు. 47 చోట్ల టాయిలెట్స్ నిర్మించినట్లు చెప్పారు. విష్ణు పుష్కరిణీ గుండాన్ని ఏర్పాటు చేశామన్నారు. చంటి బిడ్డ తల్లులకు ప్రత్యేక లాంజ్‌లు, ఎలక్ట్రిక్ వాహనాల సౌకర్యం కల్పించామని చెప్పారు. రూ. 15కోట్లతో దాతల సహాయంతో అన్నదాన సత్రం నిర్మించామని మంత్రి కొండా సురేఖ అన్నారు. 60కిలోల బంగారు తాపడంతో రాజగోపురం నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. లడ్డూ నాణ్యతలో జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. భద్రాద్రి అభివృద్ధి కోసం కొత్త మాస్టర్ లాన్ సిద్ధం చేస్తున్నామని అన్నారు.



## ముందు డ్రైనేజీ సమస్య పరిష్కరించండి

మూసీ సుందరీకరణపై కిషన్ రెడ్డి వ్యాఖ్య

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

డ్రైనేజీ సమస్య పరిష్కారం కాకుండా మూసీ సుందరీకరణ జరగదని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలోని 30 శాతం జనాభా హైదరాబాద్‌లోనే ఉందన్నారు. మూసీ సుందరీకరణను ఎవరూ వ్యతిరేకించడం లేదని స్పష్టంచేశారు. ఇప్పుడున్న మూసీకి రెండువైపులా రిటైనింగ్ వాల్‌ను నిర్మించి అభివృద్ధి చేయవచ్చని సూచించారు. 30 ఏళ్ల క్రితం నిర్మించుకున్న పేదల ఇళ్లను కూల్చవద్దని మాత్రమే డిమాండ్ చేస్తున్నామని



చెప్పారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్ ఆంధ్రాకేఫ్ ఎక్స్ రోడ్‌లో స్థానిక ఎమ్మెల్యే గోపాల్‌తో కలిపి సేవరేజ్ లైన్‌ను కిషన్ రెడ్డి ప్రారంభించారు. 'మూసీ సుందరీకరణ పనులు చేయండి.. మూసీ పక్కన ముఖ్యమంత్రి ఇల్లు కట్టండి' మాకేమీ అభ్యంతరం లేదని ఎద్దేవా చేశారు. కష్టపడి నిర్మించుకున్న ఇళ్లను కూల్చివేసి డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తాం.. రూ.25వేలు ఇస్తాం.. ఖాళీ చేయమనడం న్యాయం కాదని హితవు పలికారు. స్థానిక ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా మూసీ సుందరీకరణ పనులు చేయవచ్చని సూచించారు.



## ఆలయాలపై దాడులు జరుగుతున్నా చర్యలేవీ

4

## బండి సంజయ్‌తో గ్రూప్-1 అభ్యర్థుల భేటీ

కరీంనగర్, అక్షిత ప్రతినిధి :

గ్రూప్-1 పరీక్షలను రీషెడ్యూల్ చేయాలని ఆందోళనకు దిగిన అభ్యర్థులపై కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూప్-1 అభ్యర్థులు పలువురు కరీంనగర్‌లోని బండి సంజయ్ నివాసానికి వెళ్లి కలుసుకున్నారు. మెయిన్స్ పరీక్షలను వాయిదా వేయడంలో తమకు సాయం చేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా గ్రూప్స్ అభ్యర్థుల ఆందోళనకు ఆయన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. గ్రూప్-1 అభ్యర్థులపై లాఠీచార్జ్ చేయడం దారుణమని బండి సంజయ్ అన్నారు. న్యాయం కోరితే రక్తం కళ్లజూస్తారా అని మండిపడ్డారు.

# మూసీపై సీఎం రేవంత్ వ్యాఖ్యలు అర్ధరహితం

**చర్చకు తాము సిద్ధంగా ఉన్నామన్న హరీష్ రావు**

**మల్లన్నసాగర్ బాధితులకు మంచి ప్యాకేజీ ఇచ్చామని వెల్లడి**

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

మూసీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. సీఎం రేవంత్ సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం మాజీ మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. 'రేవంత్ రెడ్డి సవాలుకు సిద్ధం. రేపు రమ్మంటావా.. ఎల్లుండి రమ్మంటావా. సెక్యూరిటీ లేకుండా వస్తా అన్నావ్. పోదాం పదా. డేట్, టైం మీరే చెప్పండి, కారు డ్రైవింగ్ చేసుకుంటూ ఇద్దరమే పోదాం. లేదంటే రేపు ఉదయం 9 గంటలకు నేను సిద్ధం. ముందు మూసీ నిర్వాసితుల వద్దకు, ఆ తర్వాత ఆర్అండ్ఆర్ కాలని, మల్లన్న సాగర్, రంగనాయక సాగర్ కట్ట మీదకు పోదాం అక్కడే కూర్చొని మాట్లాడుదాం' అంటూ మాజీ మంత్రి సవాల్ విసిరారు. 2013 చట్టానికి మించిన ప్రయోజనాలు మల్లన్న సాగర్ ప్రజలకు ఇచ్చింది బీఆర్ఎస్ పార్టీ అని చెప్పుకొచ్చారు. పేదల ఇళ్ళను కూల్చటాన్ని మాత్రమే బీఆర్ఎస్ వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి సీఎం మాటలతో అబద్ధం కూడా ఆశ్చర్యపోయిందన్నారు. ప్రజల దృష్టిని మరల్చడం కోసమే సీఎం రేవంత్ మూసీ అంశాన్ని తీసుకొచ్చా రన్నారు. ఎన్నికల హామీలు నెరవేర్చటంలో కాంగ్రెస్ చతికిలపడిందని విమర్శించారు. నదీ జలాల శుద్ధితో మూసీ నది పునర్జీవ ప్రక్రియ మొదలు పెట్టాలన్నారు. మొదట మూసీ నదిలో వ్యర్థాలు వచ్చి చేరకుండా అడ్డుకోవాలని సూచించారు. రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి స్థాయిని దిగజార్చారని మండిపడ్డారు. మూసీలో గోదావరి నీళ్ళను కలపటానికి డీపీఆర్ కూడా సిద్ధమైందని తెలిపారు. గుజరాత్‌లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా రాలేదన్నారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్టు అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి కీలక కామెంట్స్ చేశారు. తెలంగాణ భవిష్యత్‌ను నిర్దేశిరచే ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టిందన్నారు. 33 బృందాలు మూసీ పరివాహకంపై అధ్యయనం చేశాయని సీఎం తెలిపారు. మూసీ పరివాహకంలో నివసిస్తున్న వారు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని.. అలాంటి వారికి మెరుగైన జీవితం అందించాలని భావిస్తున్నామన్నారు. విషవలయం లో పేదలు ఉండాలనేది కొందరి ఆలోచన అంటూ విపక్షాలపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు సీఎం రేవంత్. భూగరిష్ట పరిమితి చట్టాన్ని వ్యతిరేకించిన వర్గం కూడా దేశంలో ఉండేదన్నారు. పేదలు ఎప్పుడూ పేదలుగానే ఉండాలని దొరలు, భూస్వాములు భావిస్తారన్నారు. కొందరు ప్రజా ప్రతినిధులు, అధికారులు రాష్ట్రాన్ని దోచుకున్నారని సీఎం ఆరోపించారు. తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదని.. మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమం అని చెప్పారాయన. కొందరి మెదడులో మూసీలో ఉన్న మురికి కంటే.. ఎక్కువ విషం నింపుకున్నారంటూ విపక్ష నేతలపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విషపూరిత ఆలోచనలతోనే మూసీ ప్రాజెక్ట్‌పై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఇదే సమయంలో ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ, కిష్టాపూర్ ఎక్కడికైనా.. సెక్యూరిటీ లేకుండా తానువ స్తానని అన్నారు. విపక్ష నేతలు కూడా రావాలని సవాల్ విసిరారు. అక్కడ రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిద్దామన్నారు.

# యదాతథంగా గ్రూప్-1 మెయిన్స్ ఎగ్జామ్

**సింగిల్ బెంచ్ తీర్పును సమర్థించిన డివిజన్ బెంచ్**

**వాయిదా కోరుతూ వేసిన పిటిషన్ల డిస్మిస్**

**సుప్రీంను ఆశ్రయించిన పలువురు అభ్యర్థులు**

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ గ్రూప్ 1 పరీక్ష రాసే అభ్యర్థులకు రాష్ట్ర హైకోర్టు బిగ్ షాక్ ఇచ్చింది . గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షకు హైకోర్టు డివిజన్ బెంచ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పరీక్షలు వాయిదా వేయాలన్న గ్రూప్ – 1 అభ్యర్థుల రిట్ అప్పీల్‌ను హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టేసింది. సింగిల్ బెంచ్ తీర్పును డివిజన్ బెంచ్ సమర్థించింది. దీంతో ఈ నెల 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు గ్రూప్ – 1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 46 పరీక్షాలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. 31,383 మంది అభ్యర్థులు గ్రూప్ 1 పరీక్షకు హాజరు కానున్నారు. పరీక్షా కేంద్రాలకు 200 మీటర్ల దూరంలో ఆంక్షలు అధికారులు విధించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఐదుగురికన్నా ఎక్కువ మంది గుమికూడరాదని హెచ్చరించారు.ఇదిలాఉంటే.. తెలంగాణ గ్రూప్ 1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. జీవో 29ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో 29 వల్ల జరిగే నష్టాన్ని ప్రధాన న్యాయమూర్తికి తమ న్యాయవాది వివరించారని విద్యార్థులు చెప్పారు. సోమవారం రోజు మొదటి కేసుగా తీసుకొని విచారిస్తామని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ ప్రకటిస్తూ విచారణను వాయిదా వేశారు. జీవో 55నే అమలు చేయాలని విద్యార్థులంతా కోరినా.. సీఎం పెడచెవిన పెట్టారని గ్రూప్ 1 అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సుప్రీంకోర్టుతో మొట్టికాయలు కొట్టించుకోక ముందే ప్రభుత్వం దిగివచ్చి జీవో 29ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హైడ్రా గురించి మాట్లాడుతున్న సీఎం.. జీవో 29 వల్ల నష్టపోయే విద్యార్థుల గురించి ఎందుకు స్పందించడం లేదని గ్రూప్ 1 అభ్యర్థులు నిలదీస్తున్నారు. హైదరాబాద్ అశోక్ నగర్‌లో ఇప్పటికే పోలీసులు దాడులు చేస్తున్నారని గ్రూప్ 1 అభ్యర్థులు వాపోయారు. గ్రూప్ 1 చదివే విద్యార్థులపై దాడులు చేస్తూ.. పోలీస్ స్టేషన్‌లో ఉంచి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కోర్టు తీర్పు వచ్చే వరకు గ్రూప్ 1 మెయిన్స్ రద్దు చేయాల్సిందేనని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ 2.0 ఉద్యమాన్ని మళ్లీ చూస్తారంటూ రేవంత్ సర్కార్‌ను విద్యార్థులు హెచ్చరించారు. జీవో 29 గ్రూప్ 1 విద్యార్థులకు శాపంగా మారిందన్నారు. సీఎం మొండిగా ఎందుకు వెళ్తున్నారో చెప్పాలన్నారు. రాజ్యాంగాన్ని కాపాడాలని రాహుల్ గాంధీ చెప్తుంటే, రేవంత్ రెడ్డేమో ఆ స్ఫూర్తిని తుంగలో తొక్కేలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022లో కేసీఆర్ జీవో 55 తెచ్చారని.. గ్రూప్ 1 లో రిజర్వేషన్లు అమలు అయ్యేలా తీసుకొచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జీవో 29 తీసుకొచ్చారని.. దీని వల్ల గ్రూప్ 1 అభ్యర్థులకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టులో న్యాయం జరుగుతుందనే ఆశాభావం ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అశోక్ నగర్ వచ్చి విద్యార్థులతో మాట్లాడి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# రేవంత్ కుర్చీకి ఎసరు!

**హైడ్రా, మూసీ, గ్రూప్-1 విషయాల్లో జాగ్రత్త**

**కేంద్రమంత్రి బండి సంజయ్ సచలన వ్యాఖ్యలు**

కరీంనగర్, అక్షిత ప్రతినిధి :

సిఎం రేవంత్ కుర్చీకి ఎసరు పెడుతున్నారు..మైడ్రా, మూసీ, గ్రూప్-1 విషయాల్లో జాగ్రత్త పడాలి..అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ సచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌ను పదవి నుంచి దింపేందుకు కాంగ్రెస్‌లోని కొందరు మంత్రులు ప్రయత్నిస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సీఎం పీఠం నుంచి దించాలని కాంగ్రెస్ మంత్రులు చూస్తున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. గోతికాడ నక్కలా రేవంత్‌ను దింపేయాలని కుట్ర చేస్తున్నారని అన్నారు. హైడ్రా, మూసీ, గ్రూప్-1 విషయంలో జాగ్రత్త పడకపోతే.. రేవంత్ రెడ్డికు చిక్కులు తప్పవని బండి సంజయ్ అన్నారు. జనంలో రేవంత్‌కు వ్యతిరేకత రావాలని కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులే చూస్తున్నారని అన్నారు. గ్రూప్-1 అభ్యర్థుల మీద దాడులు చేయడం దారుణమని చెప్పారు. గ్రూప్-1 అభ్యర్థులు చేసిన తప్పేంటీ అని ప్రశ్నించారు. ప్రభుత్వం దుర్మార్గంగా, రాక్షసంగా వ్యవహారిస్తోందని బండి సంజయ్ ధ్వజమెత్తారు. విద్యార్థులను విచక్షణ రహితంగా కొట్టడం దారుణమని అన్నారు. ప్రభుత్వానిది చిల్లర నిర్ణయమని.. పేదల పొట్ట కొడుతారా అని బండి సంజయ్ మండిపడ్డారు. గ్రూప్-1 పరీక్ష రీ షెడ్యూల్ చేయాలని కోరారు. విద్యార్థుల బతుకులను నాశనం చేస్తారా అని నిలదీశారు.


# పలు యూనివర్సిటీలకు విసిల నియామకం

**ఓయూ విసిగా ఎం కుమార్**

**తెలుగు వర్సిటీ విసిగా నిత్యానందరావు**

**ఉత్తర్వులు జారీ చేసిన గవర్నర్**

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :




తెలంగాణలో పలు యూనివర్శిటీలకు కొత్త వైస్ చాన్సలర్స్ లను నియమిస్తూ శుక్రవారం రాష్ట్ర గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఏడాది మార్చి 21తో విసిల పదవీకాలం ముగియడంతో ప్రస్తుతం అన్ని యూనివర్శిటీలకు ఇన్‌చార్జ్ విసిలుగా ఐఎఎస్‌లు వ్యవహరిస్తున్నారు. బాసర ట్రిపుల్ ఐటి, మహిళా యూనివర్శిటీ మినహా రాష్ట్ర వ్యాప్తంగా మిగిలిన 10 యూనివర్శిటీలకు తెలంగాణ ప్రభుత్వం గతంలో సెర్చ్ కమిటీలను నియమించింది. ఈ కమిటీలు దరఖాస్తులను పరిశీలించి ఒక్కో యూనివర్శిటీకి ముగ్గురి పేర్లను గవర్నర్‌కి సిఫారసు చేస్తాయి. పది విసి పోస్టులకు 312 మంది దరఖాస్తు చేసుకున్నారు. కొత్తగా నియమితులై విసిల్లో అనుభవం, కులాలను పరిగణనలోకి తీసుకున్నట్లు అర్థం అవుతోంది. ఇందులో పాలమూరు యూనివర్శిటీ విసిగా జి.ఎస్. శ్రీనివాస్, కాకతీయ యూనివర్శిటీ విసిగా ప్రతాప్ రెడ్డి, ఉస్మానియా యూనివర్శిటీ విసిగా ఎం. కుమార్, శాతవాహన వర్శిటీ విసిగా ఉమేష్ కుమార్ తెలుగు వర్సిటీ విసిగా నిత్యానందరావు, మహాత్మాగాంధీ వర్శిటీ విసిగా అల్తాఫ్ హుస్సేన్, తెలంగాణ యూనివర్శిటీ విసిగా యాదగిరి రావు, జయశంకర్ వర్శిటీ విసిగా జానయ్య,శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ హార్టికల్చర్ వర్శిటీ విసిగా రాజిరెడ్డిలు నియమితులయ్యారు. ప్రభుత్వ సూచనలతో గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా.. తెలంగాణలో చాలా కాలంగా వీసీల పోస్టులు ఖాళీగా ఉన్న విషయం తెలిసిందే. దాదాపు ఏడాదిన్నర కాలంగా వీసీలు లేకుండా పోయారు. అంతేకాదు ఇన్‌చార్జ్ వీసీలుగా సీనియర్ ఐఏఎస్‌లను నియమించినప్పటికీ వర్సిటీలో పరిస్థితి ఏమాత్రం మారలేదు. వీసీలు లేక అనేక యూనివర్సిటీల్లో పాలన గాడి తప్పినట్లైంది. పలు వర్సిటీల్లో అక్రమాలు జరిగాయని కూడా ఆరోపణలు వచ్చాయి. సరైన వసతులు లేక అనేకసార్లు విద్యార్థులు ఆందోళనబాట పట్టిన విషయం తెలిసిందే. తమ సమస్యలు పరిష్కరించాలని కొత్త వీసీలను నియమించాలని విద్యార్థులు పట్టుబట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. వసతి గృహాల్లో పరిస్థితి మరీ అధ్వాన్నంగా మారింది. హాస్టల్స్‌లో సరైన భోజన సదుపాయం లేక, నాణ్యమైన ఆహారం లేక విద్యార్థులు అవస్థలు పడ్డ సందర్భాలు ఎన్నో. అంతేకాకుండా హాస్టల్స్‌లో విషపు పురుగులు తిరుగుతుండటంతో విద్యార్థులు మరింత భయాందోళనకు గురైన పరిస్థితులు ఉన్నాయి.అలాగే వీసీ పోస్టుల కోసం అనేక మంది ప్రొఫెసర్లు పైరవీలు చేసినట్లు సమాచారం. చివరకు ఎట్టకేలకు వీసీల నియామకంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తొమ్మిది యూనివర్సిటీలకు వీసీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త వీసీల ఆధ్వర్యంలో యూనివర్సిటీల్లో పరిస్థితి మారుతుందని ప్రభుత్వం ఆశిస్తోంది.

# మూసీ పునరావాస మహిళా సంఘాలకు చేయూత

**రూ.3.44కోట్ల నగదు**

**చెక్కులు పంపిణీ**

**వారికి అండగా ఉంటామన్న**

**మంత్రి మంత్రి సీతక్క**

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :





మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి పునరావాసం కల్పించి, వారి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి న్యాయం చేస్తుందని మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) పేర్కొన్నారు. శుక్రవారం ప్రజా భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మూసీ పరివాహక ప్రాంతాల స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ... ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వెళ్ళేటప్పుడు జరిగే బాధను గుర్తుచేస్తూ, ఇటీవల ఖమ్మం, మహబూబాబాద్ వంటి ప్రాంతాలు వరదల వల్ల నష్టపోయాయని, అలాగే మూసీ మురికి నీటి కారణంగా అనారోగ్య సమస్యలు వచ్చాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆ నీటిని త్రాగదగిన స్థాయికి తీసుకు రావడానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. బాధిత మహిళలకు రూ. 2 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని, అందులో రూ. 1.40 లక్షలు సబ్సిడీగా ఉంటాయని, మిగిలిన రూ. 60 వేల రూపాయలు మూడు సంవత్సరాల్లో చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వివిధ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. అనుకోకుండా వరదలు వచ్చినప్పుడు ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సన్నద్ధంగా ఉంటామని తెలిపారు. పునరావాసం పొందిన బాధిత కుటుంబాలకు ఉచిత విద్య, అంగన్వాడీ కేంద్రాలలో ప్రవేశం, అలాగే రెండు పడకల గదుల నిర్మాణం ఉచితంగా అందించామని చెప్పారు. మూసీ రివర్ పరిరక్షణలో జిహెచ్ఎంసి అర్బన్ డెవలప్మెంట్ విభాగం ఆధ్వర్యంలో బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాగా కృషి చేశారని మంత్రి సీతక్క ప్రశంసించారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు జిహెచ్ఎంసి కమిషనర్ కృషి మేరకు బాధిత కుటుంబాలకు న్యాయం చేకూర్చడం ముఖ్య భూమిక పోషించినట్లు పేర్కొన్నారు. ఇక నుండి కూడా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ ప్రక్షాళన జిహెచ్ఎంసి పాత్ర కీలకమని మంత్రి సీతక్క ప్రశంసించారు. మలక్ పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బిన్ బలాల మాట్లాడుతూ... మలక్ పేట్ నియోజకవర్గంలో మూసీ పరివాహక ప్రాంతంలో వరదలు వచ్చినప్పుడు పునరావస కేంద్రాలకు తరలించేవారమని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని, మూసీ నిర్వాసితులకు పిల్లి గుడిసె కాలనీలో 130 కుటుంబాలకు పునరావాసం కల్పించామని తెలిపారు. మూసీ లో చాలా మంది బాధ పడ్డారని ఇప్పుడు ఏ బాధ ఉండదని తెలిపారు. త్రాగునీటి సమస్యను పరిష్కరించడానికి ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మూసీ పునరావాస మహిళా సంఘాలకు రూ.3.44కోట్లను 172 మంది మహిళలకు ఒక్కొక్కరికి 2 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని మలక్ పేట్, కార్వాన్ శాసన సభ్యులు అహ్మద్ బిన్ బలాల, కౌసర్ మొహమందిన్, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డిలతో కలిసి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సేర్ప్ సి ఇ ఓ దివ్య దేవరాజ్, మూసీ జె ఎండీ గౌతమి, శ్రీనివాస్ రెడ్డి, మూసీ ఈ డి, ఎస్.సి కార్పొరేషన్ ఎండి మల్లయ్య భట్టు, తదితరులు పాల్గొన్నారు.

# అపరిచితుడిలా మాట్లాడుతున్న రేవంత్

**మూసీపై రోజుకో మాటతో ప్రజల్లో గందరగోళం**

**మూసీని మురికికూపంగా చేసిన ఘనత కాంగ్రెస్‌దే**

**మూసీలో వరదలు వచ్చినా..నీళ్లునిలిచే ప్రసక్తే లేదు**

**పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన కెటిఆర్**

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :




మూసీ సుందరీకరణపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజుకో మాట మాట్లాడుతూ.. అపరిచితుడిలాగా మారిపోయాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. మూసీ సుందరీకరణ చేస్తాం అని మొట్టమొదట చెప్పిందే రేవంత్ రెడ్డి.. కానీ నిన్న ప్రెస్ మీట్లో అసలు సుందరీకరణ మాట ఎక్కడి నుంచి వచ్చిందని అంటున్నాడని కేటీఆర్గ ÷ర్ అయ్యారు. తెలంగాణ భవన్‌లో మూసీపై కేటీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి ఒక రోజు సుందరీకరణ అంటాడు.. మరొక రోజు ప్రక్షాళన అంటాడు.. మరో రోజు పునరుజ్జీవం అంటాడు అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. మూసీ సుందరీకరణ అనే మాట మొట్టమొదటు వాడింది రేవంత్ రెడ్డి. గోపన్‌పల్లిలో మాట్లాడుతూ లక్షన్నర కోట్లతో మూసీ సుందరీకరణ చేస్తామని చెప్పారు. కానీ ఇవాళ ఆయన ఒక అపరిచితుడిలా మారారు. ఆయన నోట్లో నుంచి అబద్ధాలు వస్తున్నాయి. లక్షన్నర కోట్లు ఎవరు అన్నారని అంటుండు. నల్లగొండకు మంచినీళ్లు ఇస్తుంటే మీకు మనసున పడుతలేదా అంటున్నాడు. నల్లగొండ జిల్లా ప్రజలను రెచ్చగొడుతున్నాడని కేటీఆర్ ధ్వజమెత్తారు. మూసీ ప్రక్షాళన ఇష్టం లేదని మీరంటే ఖర్చు పెట్టిన రూ. 140 కోట్లు నా ఆస్తి అమ్మైన కడుతా అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. రేవంత్ రెడ్డి అఫిడవిట్‌లో ఏమో రూ. 30 కోట్లే తన ఆస్తి అని చూపించాడు. మరి రూ. 140 కోట్లు తమ్ముడి స్వచ్ బయో కంపెనీ నుండి తేస్తాడా, బావమరిది అమృత్ కంపెనీ నుండి అమృతం ఏమైనా జుర్రుతాడా? అని కేటీఆర్ విమర్శించారు. మూసీ మురికి కూపంగా మారిందన్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నా.. మూసీని మురికి కూపంగా మార్చింది కచ్చితంగా గత పాలకులే.. అందులో సింహభాగం కాంగ్రెస్ ప్రభుత్వానిది అయితే.. కొద్దిభాగం టీడీపీ ప్రభుత్వానికి కూడా దక్కుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. మూసీ స్టోరీ ఏంటని ఆలోచిస్తే.. మూసీ నది కృష్ణానదికి ఉపనది. పైన అనంతగిరి కొండల్లో ముచ్‌కుంద వద్ద మూసీ ఉద్భవించింది. 267 కి.మీ. ప్రయాణం చేసి హైదరాబాద్ నగరం మీదుగా వాడపల్లి వద్ద కృష్ణా నదిలో కలుస్తుంది. 1591లో కులీకుతుబ్ షా హైదరాబాద్ నగరాన్ని మూసీ తీరాన నిర్మించారు. రెండు నదులుగా మూసా ఈసాగా ప్రారంభమై.. హైదరాబాద్‌లోని బాపు ఘాట్ వద్ద మూసీ నదిగా ఏర్పడుతాయి. గతంలో ఈ నదిని ముచ్‌కుంద అని కూడా పిలిచేవారు. 1908లో మూసీలో ఒక భయంకరమైన వరద వచ్చింది. కుంభవృష్టి లాంటి వర్షం పడడం కారణంగా అతి పెద్ద వరద సంభవించి 15 వేల మంది మరణించారు. చాలా మంది ఇబ్బంది పడ్డారు. నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ హైదరాబాద్ ప్రజలను వరద నుంచి కాపాడాలని చెప్పి.. నాటి ప్రముఖ ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యను పిలిచి చర్చించారు. నాడు ఆయన డిజైన్ చేసింది ఉస్మాన్ సాగర్(గండిపేట) 1920లో పూర్తయింది, హిమాయాత్ సాగర్ 1927లో పూర్తయింది. ఈ రెండింటి రిజర్వాయర్ల వెనుక ఒక ఉద్దేశం ఉంది. ఒకటి హైదరాబాద్ ప్రజలకు మంచినీరు అందించడం, రెండోది భారీగా వరదలు వచ్చిన వాటిని ఆపేందుకు, హైదరాబాద్‌లో ఆవాసాలు మునగకుండా, ప్రాణ ఆస్తి నష్టం కలగకుండా.. రక్షణ కవచం లాగా ఉండాలనే ఉద్దేశంతో ఈ రెండు రిజర్వాయర్లు నిర్మించారు. ఆ తర్వాత 95 ఏండ్ల పాటు మూసీలో ఏ ప్రభుత్వం గొప్పగా పని చేసింది లేదు అని కేటీఆర్ తెలిపారు. మూసీకి ఒక ప్రత్యేకత ఉంది. పశ్చిమం నుంచి తూర్పు వైపునకు ప్రవహిస్తోంది. పశ్చిమాన ఉండే మంచిరేవుల వద్ద తీసుకుంటే.. ఈస్ట్‌లో ఉండే ఓఆర్ఆర్ దాకా 57.5 కిలోమీటర్లలో 84 మీటర్ల కిందకు ఫాస్ట్‌గా ప్రవహిస్తుంది. ఇది ప్రకృతి ప్రసాదించిన వరంగా చెప్పొచ్చు. వరద వేగంగా కిందకు జాలువారుతుంది. రెండోది గతంలో ఉన్న ఎంసీహెచ్, 2007-08లో ఏర్పడ్డ జీహెచ్ఎంసీ కానీ.. ఈ పరిధి తీసుకుంటే 90 శాతం రెయిన్ వాటర్, 90 శాతం సీవరేజ్ కానీ గ్రావిటీ ద్వారా మూసీలోకి వస్తుంది. 54 ప్రధాన నాలాలు ఉన్నాయి.

# వరికి క్వింటాలు కు అదనంగా ఇస్తానన్న 500 రూపాయల బోనస్ విధి విధానాలను వెంటనే ప్రకటించాలి

## సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు



**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి.**

అసెంబ్లీ ఎన్నికలకు ముందు వరి దాన్యానికి క్వింటాకు ఐదు వందల రూపాయలు బోనస్ ఇస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 10 నెలలు పూర్తి అయిందని, వానాకాలం వరి కోతలు కూడ ఇంకో వారం రోజులలో ప్రారంభం చేసే తరుణం వచ్చినా కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు విధి విధానాలను ప్రకటించక పోవడం కరెక్ట్ కాదని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం రోజు గరిడేపల్లి మండలంలోని గానుగబండ గ్రామం లో జరిగిన సిపిఐ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం వరి దాన్యం రైతులనుండి ఎలా కొనుగోలు చేస్తుంది, ప్రతి గ్రామం లో ఐకేపీ సెంటర్లను ప్రారంభం చేస్తారా, ఏ విదంగా బోనస్ ఇస్తుంది, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అదనంగా బోనస్ ఇస్తుందా అనేది ఇంతవరకు క్లారిటీ లేదని ఆయన అన్నారు. సాగర్ ఆయకట్టు పరిధిలోని రైతులు గత కొన్ని సంవత్సరాలు గా, మిర్యాలగూడ, హుజుర్నగర్, కోదాడ, సూర్యాపేట పట్టణాలలో లో వున్న రైస్ మిల్లులలో కేంద్ర ప్రభుత్వ మద్దతు దరకంటే కూడా అధిక ధరకు పచ్చి దాన్యం వరి కోయగానే అదే రోజు అమ్ముకొని వస్తున్నారని, మిల్లులలో వరి దాన్యం అమ్ముకొనే వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న క్వింటా దాన్యానికి 500 బోనస్ ఇస్తారా ఇవ్వరా స్పష్టంగా ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాగర్ ఆయకట్టు పరిధిలో వరిపంట చేతికి రాక ముందే ఈ రెండు, మూడు రోజులలో ప్రభుత్వం 500 రూపాయల బోనస్ విషయం లో స్పష్టతనిచ్చి రైతులలో గందరగోళం లేకుండా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశం లో రైతు సంఘం మండల నాయకులు అంబటి గోవిందరెడ్డి, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు పంగ సైదులు ఈదా పవన్, బొమ్మనిబోయిన సోమయ్య, షైక్ సైదులు, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బోజన ప్లేట్లు పంపిణీ చేసిన ఏఎంఆర్ ట్రస్ట్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా సంగెం మండలం కాపుల కనపర్తి జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఏ.ఎం.ఆర్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు స్టీల్ ప్లేట్ల పంపిణీ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు శోభారాణి అధ్యక్షత నిర్వహించారు. ముఖ్య అతిథిగా అన్నమనేని గోపాల్ రావు మాజీ సీఎం డి ఎన్పీడీసీఎల్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సిరీ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ డాక్టర్ పరికి సుధాకర్ ఎస్ఎంసి మెంబర్ తోటకూర మమత పాఠశాల ఉపాధ్యాయులు సీతాదేవి పద్మజ స్వప్న వినోద రాజన్న ప్రేమ చందర్ రవీందర్ అశోక్ కాపుల కనపర్తి గ్రామస్తులు లింగమూర్తి రాము నరేష్ పాల్గొన్నారు కీ.శే అన్నమనేని మేఘాంశ్ రావు జన్మదిన సందర్భంగా విద్యార్థులకు తీపి జ్ఞాపికలు స్టీల్ ప్లేట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు.

# నేడు రామన్నపేట సబ్ కోర్టు ప్రారంభం



**రామన్నపేట అక్షత ప్రతినిధి**

రామన్నపేటలో సబ్ కోర్టు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో 19న సీనియర్ సివిల్ జడ్జి (సబ్ కోర్టు) కోర్టును ప్రారంభించనున్నారు. ప్రస్తుతం రామన్నపేటలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు ఉన్నాయి. కొత్తగా ఏర్పాటు చేసే సబ్ కోర్టు పరిధిలోకి రామన్నపేట, చౌటుప్పల్, పోచం పల్లి, మోత్కూరు, అడ్డగూడూరు, వలిగొండ,సంస్థాన్నారాయణపురం రెవెన్యూ మండలాలు రానున్నాయి. ఈ కోర్టులో పదేండ్లకు పైగా శిక్షలు పడే అవకాశం ఉన్న కేసులు, విడాకులు, రూ.50లక్షల్లోపు విలువ గల సివిల్ కేసులను పరిష్కరించనున్నారు. హైకోర్టు పోర్ట్ఫోలియో జడ్జి జస్టిస్ జవ్వాజి శ్రీదేవి, హైకోర్టు జడ్జి జస్టిస్ కూనూరు లక్ష్మణ్ నూతన కోర్టును ప్రారంభించనున్నారు.రామన్నపేటకు సబ్ కోర్టు మంజూరుపై ఏడు మండలాల ప్రజలు, న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నెల రోజుల్లో ఎస్సీ, ఎస్టీ పెండింగ్ కేసులన్నీ పరిష్కారం కావాలి...!

## తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య....!!






**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జిల్లా లో ఉన్న ఎస్సీ, ఎస్టీ లకు సంబందించిన పెండింగ్ కేసులన్నీ త్వరగా పరిష్కారం అయ్యేలా జిల్లా యంత్రాంగం కృషి చేయాలనీ తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.
శుక్రవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో ల్యాండ్, అట్రాసిటీస్ సమస్య ల పైన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఎస్సీ సంక్షేమ, ఎస్సీ కార్పొరేషన్,రెవెన్యూ, పోలీస్, ట్రైబల్ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కమిషన్ చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూపెండింగ్ ఉన్న ల్యాండ్, అట్రాసిటీస్ కేసులన్నీ నెల రోజుల్లో పరిష్కారం అయ్యే దిశగా కృషి చేయాలన్నారు. స్పెషల్ డ్రైవ్ పెట్టుకొని పెండింగ్ కేసులు లేకుండా వివిధ శాఖల అధికారులు కసరత్తు చేయాలన్నారు. ప్రతీ ఒక్కరికి చట్టం మీద భయం ఉండాలని... భారత రాజ్యాంగం పట్ల అందరం గౌరవం కలిగి ఉండాలన్నారు. యాక్షన్ ప్లాన్ ప్రకారంగా సివిల్ రైట్స్ డే ని మొక్కుబడిగా కాకుండా గ్రామ సెంటర్ లో మీటింగ్ పెట్టి,చట్టాల మీద ప్రజలకి అవగాహన కల్పించి వారిని చైతన్య పరచాలన్నారు. అలాగే విజిలెన్స్, మానటరింగ్ కమిటీ సమావేశాన్ని తప్పనిసరిగా ప్రతీ 3 నెల లకి ఒకసారి పెట్టాలన్నారుఎస్సీ, ఎస్టీ ల పైన సమాన గౌరవం కలిగి ఉండాలన్నారుజిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ... జిల్లా లో ఉన్న ఎస్సీ ఎస్టీ ప్రజల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం అలాగే... వారి సమస్య లను పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందన్నారు. జిల్లాలో మొత్తం 3 నియోజకవర్గాలు ఉండగా.. పాలకుర్తి నియోజకవర్గంలో ఎస్సీ పాపులేషన్ 18% ఉండగా, ఎస్టీ పాపులేషన్ 22%, జనగాం నియోజకవర్గంలో ఎస్సీ 19%, ఎస్టీ 8%, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లో ఎస్సీ లు 25% ఉండగా ఎస్టీ లు 8% శాతం మంది జనాభా ఉన్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల కి సంబందించిన పేమెంట్ విషయం లో ఎలాంటి ఆలస్యం లేకుండా...కేసులకు సంబందించిన ఫైల్ లకు టోకెన్ జనరేట్ చేసి పేమెంట్ చెల్లింపు కోసం ప్రత్యేకంగా ప్రణాళిక పెట్టుకున్నామన్నారు. నిర్దేశిత సమయంలో విజిలెన్స్, మానటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహిస్తూ... ఎస్సీ, ఎస్టీ సమస్య లని చర్చించి... వాటి పరిష్కార దిశగా వివిధ శాఖల అధికారులు కృషి చేస్తున్నారన్నారు. ప్రతీ నెల చివరి వారం అన్ని మండలాల్లో సివిల్ రైట్స్ డే ని నిర్వహిస్తున్నామని... ఆ కార్యక్రమం లో ఎస్సీ ఎస్టీ చట్టాల పైన ప్రజలకు అవగాహన కల్పిస్తున్నమన్నారుభారతీయ న్యాయ సంహిత ప్రకారంగా ఎస్సీ ఎస్టీ కేసుల కు సంబందించిన బాదితులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఈ సమావేశం లో డిసిపి రాజమహేంద్ర నాయక్,అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, జిల్లా శంకర్, రేణికుంట్ల ప్రవీణ్, లక్ష్మి నారాయణ, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి విక్రమ్, ఎస్సీ కార్పొరేషన్ మాధవిలత, డిటిడిఓ ప్రేమకళ, ఏసీపీ లు,అన్ని మండలాల తహసీల్దార్ లు పాల్గొన్నారు.

# పాత పోచంపల్లి రోడ్డును పునరుద్ధరణ చేయాలి

## ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.



**ఎల్బీనగర్ ,అక్షిత ప్రతినిధి**

ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శుక్రవారం రాకేశ్ మోహన్ దొబ్రియల్(ప్రధాన ముఖ్య అటవీ సంరక్షణ అధికారి)హెడ్ ఆఫ్ ఫారెస్ట్ ఫోర్స్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పాత పోచంపల్లి రోడ్డు విషయంలో గతంలో మిమ్మల్ని కలిసి పలుసార్లు ప్రస్తావన చేయడం జరిగిందని తెలిపారు. దానిలో భాగంగా గతంలో అట్టి ఫారెస్ట్ స్థలంలో రోడ్డు వేయడానికి ఎక్కువ స్థలం అటవీశాఖ వారికి ఉందని తెలియజేసిన నేపథ్యంలో ప్రస్తుతం అధికారులు చేసిన సర్వే ప్రకారం కేవలం 200 మీటర్ల కంటే తక్కువ స్థలం ఫారెస్ట్ వారి అధీనంలో ఉందని వారికి తెలిపారు. కావున మీరు అట్టి రోడ్డు విషయంలో తగు నిర్ణయాలు తీసుకోవాలని సుధీర్ రెడ్డి కోరడం జరిగింది. దానికి వారు మాట్లాడుతూ రోడ్డు విషయంలో 200 మీటర్ల ఫారెస్ట్ స్థలం గురించి తప్పకుండా పలువురు అధికారులచే చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, రవి ముదిరాజ్,అశోకప్ప తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం మండల ప్రధాన కార్యదర్శిగా సాగర్ల మల్లేష్ యాదవ్ ఎన్నిక



**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**

భారత కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీ (సి పి ఐ ఎం)మునుగోడు మండల ప్రధాన కార్యదర్శిగా సాగర్ల లింగస్వామి యాదవ్ ను శుక్రవారం జరిగిన మండల మహాసభలో ఏకగ్రీవంగా కలవలపల్లి గ్రామానికి చెందిన మల్లేష్ ను ఎన్నుకోవడం జరిగింది. విద్యార్థి ఉద్యమాల నుంచే మునుగోడు ప్రాంతం నుండి పార్టీ కార్యక్రమాలను చురుకుగా నిర్వహిస్తున్న మల్లేష్ ను పార్టీ మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఆయన మీడియాతో పంచుకోవడం జరిగింది. ఆయన నియామకానికి సహకరించిన వారికి రెడ్ సెల్యూట్ తెలిపారు.

# వరంగల్ వర్కింగ్ జర్నలిస్టుల ఇండ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకోండి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు నమూనా దరఖాస్తు ఫారం ను వరంగల్ మహానగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఎదుట టియుడబ్ల్యూజే ఐజెయు నాయకులతో కలిసి అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు శ్రీరాం రామచందర్, మట్ట దుర్గ ప్రసాద్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐజెయు అధ్యక్షులు రామచందర్ మాట్లాడుతూ ..వరంగల్ జిల్లా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం టియుడబ్ల్యూజే – ఐజెయు జిల్లా శాఖ పక్షాన మీడియా అకాడెమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి ఆదేశానుసారం వరంగల్ లో వర్కింగ్ జర్నలిస్టుల నుంచి ఇళ్లస్థలాలకు సంబంధించి పూర్తి వివరాలు కోరుతూ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని. కింద తెలిపిన ఫార్మాట్ లో అప్లికేషన్ పూర్తి చేసి ఈ రోజు నుండి 21వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా యూనియాన్ ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గా ప్రసాద్ కు ఇవ్వగలరని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రెస్ క్లబ్ ఇ సి నెంబర్ విజయరాజ్, ఐజెయు జిల్లా ఉపాధ్యక్షులు పూర్ణ వెంకన్న , వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్ల అశోక్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఆడేపు సాగర్, ఐ జె యు జిల్ల నాయకులు శ్రీధర్ , బాలాజీ నాయక్, గజ్జి సురేష్, అజయ్, అమీర్, శంకర్, కృష్ణ, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# బండ నాగారం నుండి కట్కూర్ వరకు బిటి రోడ్డు సాంక్షన్...

## కొమ్మూరిని సన్మానించిన బండ నాగారం కాంగ్రెస్ నాయకులు...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా డీసీసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి సన్మానం...బీటీ రోడ్డు బండనాగారము నుండి కట్కుర్ 5.5 కె, ఎం మంజూరీ చేయించినందుకు గాను సన్మానం... హైదరాబాద్ బంజారా హిల్స్ లోని కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నివాసం లో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకన్న, బచన్నపెట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బల్ రెడ్డి, రిటైర్డ్ టీచర్ కోల్ల నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్ల సురేందర్ రెడ్డి, ఇజ్జగిరి రాములు గారు, గ్రామ కమిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీధర్ రెడ్డి.., పార్టీ సీనియర్ నాయకులు చల్ల రమేష్ రెడ్డి , జంగిలి స్వామి, ఇజ్జాగిరి నరేష్ ,ఆరేళ్ల బాస్కర్, ఇజ్జగిరీ పరుశరాములుఎల్ల చంద్రారెడ్డి, బత్తిని సాయిబాబా..పార్టీ కర్యనిర్వహన మానేపల్లీ బాపురాజు,మానేపల్లి మల్లయ,పార్టీ యూత్ గండి సురేష్ గారు, జిల్లా స్థాయి,మండల స్థాయి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనగాం జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 68వ జిల్లా స్థాయి క్రీడా పోటీలు

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఈ పోటీలను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా,స్టేషన్ ఘనపూర్ ఎంఎల్ఏ కడియం శ్రీహరి, అడిషనల్ కలెక్టర్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ పింకేశ్ కుమార్ లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికీ విద్యతో పాటు శారీరక వికాసం కోసం క్రీడలు చాలా అవసరం అన్నారు. మండల స్థాయిలో విజయం సాధించి, జిల్లా స్థాయికి వచ్చిన ప్రతి క్రీడాకారుడిలో ప్రతిభ ఉన్నట్లేనని, జిల్లా స్థాయిలో ఓడినంత మాత్రాన భాధ పడవద్దని, ఓటమి గెలుపుకు నాంది గా తీసుకోవాలని క్రీడాకారులకు సూచించారు. శుక్రవారం బాలురలకు, శనివారం బాలికలకి క్రీడలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ ఎంఎల్ఏ కడియం శ్రీహరి మాట్లాడుతూ... జనగాం జిల్లా నుండి క్రీడాకారులు రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని విజయం సాధించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని...ఇందుకు గాను మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడ్జెట్ లో మొదటిసారిగా 380 కోట్లు కేటాయించారని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాలలో క్రీడ ప్రాంగణాలు ఉన్నాయని, వాటిని అభివృద్ధి చేసి గ్రామాలలో ఉన్న క్రీడా కారులను గుర్తించాల్సిన బాధ్యత ప్రతి వ్యాయమ ఉపాధ్యాయుని పై ఉందని అన్నారు. 2028 లో జరిగే ఒలంపిక్స్ కు అందరూ సన్నద్ధం కావాలని ఎంఎల్ఏ క్రీడాకారులకు సూచించారు. అనంతరం ఎంఎల్ఏ, అడిషనల్ కలెక్టర్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ పింకేశ్ కుమార్ లు వాలీబాల్ క్రీడలని ఆడి.. క్రీడాకారులలో ఉత్సాహం నింపారు.

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి సింగారం ప్రజల కృతజ్ఞతలు

**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి సింగారం గ్రామానికి 28 హైమాస్ట్ లైట్లు మంజూరు చేశారు. గ్రామ అభివృద్ధి కమిటీ తీర్మానం ప్రకారం అట్టి లైట్లను 8 వార్డులలో గుర్తించిన స్తంభాలకు శుక్రవారం బిగించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ, గ్రామస్థులు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పోగుల జానకిప్రకాశ్, జిల్లా లక్ష్మమ్మ వెంకటేష్, ఉప్పునూతల రమేష్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు కుంభం చెన్నారెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# ఎద్దు గూడెం రోడ్డు బీటీ రోడ్డు చేయాలని కొమ్మూరికి వినతి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పెద్దగూడెం గ్రామ వాసులు శుక్రవారం రోజున జనగామ డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డిని హైదరబాద్ లోని తన నివాసంలో బచ్చన్నపేట మండలం ఎద్దు గూడెం గ్రామ ప్రజలు కలిసి బి టీ రోడ్ సాంక్షన్ చేయాలి అని వినతి పత్రం ఇచ్చారు... కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, బి టీ రోడ్ సాంక్షన్ చెపిస్త అని హామీ ఇవ్వడంతో... ఎద్దు గూడెం గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల పార్టీ అధ్యక్షులు నూకల బాల్రెడ్డి, చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకట చారి, ఎద్దు హరీష్, ఎద్దు యాదగిరి, వెంకటేష్, పుల్లయ్య, విగ్నేశ్వర్, సాయిబాబు, మహేందర్, రవీందర్, మహేష్ పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# పశ్చిమాసియాను యుద్ధంలోకి లాగుతున్న ఇజ్రాయిల్




ఇజ్రాయిల్ ఘర్షణను పెంచుతూ పోయి, పశ్చిమాసియాను ఒక విస్తృత యుద్ధంలోకి లాగుతోంది. ఇజ్రాయిల్ ఒక సంవత్సర కాలంగా, గాజాలో మానవ హననాన్ని సాగిస్తోంది. లెబనాన్ లోకి ఇజ్రాయిల్ ప్రవేశించిన తరువాత, ఇరాన్‌పై మిస్సైల్ దాడికి తెగబడింది. తరువాత ఈ యుద్ధం ఇంకేమాత్రమూ గాజాకు పరిమితమై లేదు. ఇరాన్ అణు స్థావరాలపై దాడి చేస్తామని ఇజ్రాయిల్ బెదిరిస్తున్నదంటే, అమెరికా ఇస్తున్న పూర్తి మద్దతుతోనే. ఇప్పుడీ యుద్ధం ఒక నూతన దశలోకి ప్రవేశించింది. యెమెన్, సిరియా, ఇరాక్‌లు ఈ విస్తృతమైన యుద్ధంలోకి లాగబడ్డాయి. దీని ప్రభావం, ఆ ప్రాంతాన్ని దాటి ప్రపంచమంతటా పడుతోంది. అమెరికా, ఇజ్రాయిల్ జంటగా యుద్ధాన్ని పెంచుతూ తగ్గిస్తూ, చెలగాటమాడుతున్నాయి.కానీ ఒక విషయం మరచిపోకూడదు. మొదటి ప్రపంచ యుద్ధం రావాలని, ఆనాడు ఏ పెద్ద దేశమూ అనుకోలేదు. తాము ఒక మెట్టు ఎక్కి బెదిరిస్తే, మిగిలిన వాళ్ళు ఒక మెట్టు దిగుతారని అనుకున్నారు. అమెరికన్ తాత్వికుడు జార్జ్ శాంతాయన చెప్పినట్టు 'గతాన్ని మరిచిపోయిన వాళ్ళు, మళ్లీ ఆ గతాన్ని పునరావృతం కానిస్తారు.' అయితే ఈసారి మాత్రం ఏ యుద్ధమైనా అణ్వాయుధాలతోనే ముగుస్తుంది. ఇరాన్‌లో ఉన్న న్యూక్లియర్ వ్యవస్థలను, ఇజ్రాయిల్ నాశనం చేయటానికి అమెరికా సహకరిస్తే, ప్రపంచ యుద్ధం ప్రారంభ మైనట్టు అనుకోవాల్సి వస్తుంది. రష్యా, చైనాలు పశ్చిమాసియాలో మరో నయా వలసను అంగీకరించడం కష్టం కాబట్టి, ఈ పరిస్థితి తప్పదు.

### అమెరికా వ్యూహాలు

ఇజ్రాయిల్ దాడి గాజాలోని, పౌర సదుపాయ వ్యవస్థలన్నింటినీ ధ్వంసం చేసింది. 42,000 మందిని చంపింది. భవనాలను కూల్చింది. 19 లక్షల ప్రజలను-అంటే పది మందిలో తొమ్మిది మందిని-నిర్వాసితులను చేసింది. పాలస్తీనా గతకాలపు విధ్వంసం (నక్బా) సందర్భంగా, శరణార్థులుగా వచ్చిన వాళ్లే గాజాలో ఎక్కువ. గాజా ప్రజలపై ఆ యుద్ధం కొనసాగుతూనే ఉంది. అయితే ఆ యుద్ధం లెబనాన్ లోకి ప్రవేశించిన తర్వాత, ఇరాన్ లాగబడ్డ తర్వాత, గాజాపై దృష్టి కొంచెం తగ్గింది.యుద్ధం ఒక విస్తృత దృశ్యం. దాన్ని అర్థం చేసుకునే ముందు, కొన్ని అంశాలను మనం గుర్తుపెట్టుకోవాలి. సిరియాలో ఉండే ఇరాన్ ఎంబసీపై బాంబులు వేసి, ముఖ్యులైన మిలటరీ, దౌత్య ప్రముఖులను చంపింది. సిరియాపై దాడి చేసిందీ ఇజ్రాయిలే. ఓస్లో ఒప్పందం పాలస్తీనాను ఒక స్వతంత్ర దేశంగా వాగ్దానం చేస్తే, దాన్ని తుంగలో తొక్కి, అత్యధిక భాగాన్ని ఆక్రమించిందీ ఇజ్రాయిలే.అయితే గాజా యుద్ధాన్ని, ఇజ్రాయిల్ ఎందుకని లెబనాన్ లోకి విస్తరించింది? పేజర్, వాకీటాకీ పేలుళ్ళు, హిజ్బుల్లా నాయకుడు హసన్ నస్రుల్లా హత్య, లెబనాన్ దురాక్రమణ-ఇవేవీ తెలివైన సైనిక చర్యలుగా అనిపించవు. గాజా అనే చిన్న ముక్కలో ఉన్న, హమాస్‌ను మట్టుబెట్టాలనే సైనిక లక్ష్యాన్ని కూడా, ఒక సంవత్సరం అయినా, ఇజ్రాయిల్ సాధించలేకపోయింది. అమెరికా, నాటోలకున్న వ్యూహాత్మక లక్ష్యాలతో, ఇజ్రాయిల్‌కు వున్న మరో రెండు లక్ష్యాలను అనుసంధానించి చూస్తే తప్ప, ఇజ్రాయిల్ చర్యలు అర్థం కావు.పశ్చిమాసియాపై అమెరికా నియంత్రణ బలహీనపడటం (పాశ్చాత్య దేశాలు, అట్లాంటిక్ దేశాలు దీన్నే మధ్య ప్రాచ్యం అంటారు), ఇరాన్ బలపడటం, ఇరాక్ దురాక్రమణ తర్వాత అక్కడి ప్రజల నుండి దూరం కావడం, సిరియా పాలకుల్ని తొలగించ లేకపోవడం-ఇవన్నీ అమెరికా దృష్టిలో వైఫల్యాలు. అవసరమైతే సైన్యాన్ని ఉపయోగించి అయినా, పర్షియన్ గల్ఫ్‌లో అమెరికా ప్రయోజనాలను కాపాడాలనే కార్టర్ సిద్ధాంతానికి ముప్పు ఏర్పడినట్లు అమెరికా భావిస్తున్నది. గల్ఫ్ చమురును అమెరికా తన సొంత చమురు నిల్వల వ్యూహాత్మక పొడిగింపుగా భావిస్తున్నట్టు కనిపిస్తున్నది. అలాగే ఇజ్రాయిల్‌ను కూడా, తమకు మిలిటరీ పొడిగింపుగా అమెరికా, నాటో, పాశ్చాత్య దేశాలు భావిస్తున్నాయి. అందుకే ఇజ్రాయిల్‌కు ఈ దేశాలన్నీ సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నాయి. ఇరాన్‌తో శత్రుత్వం కొనసాగుతూ వస్తుందన్నా, ఇరాక్, సిరియా, లిబియా దేశాల ప్రభుత్వాలను కూల్చాలనే ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నా దానికి కారణం ఇవే.హమాస్ రాజకీయ విభాగపు అధినేత ఇస్మాయిల్ హనియే హత్యతో, గాజాలో జరుగుతున్న యుద్ధం, ఇరాన్‌కు లెబనాన్‌కూ విస్తరించింది. హనియే ఖతార్‌లో ఉండేవాడు. కానీ ఇరాన్ కొత్త అధ్యక్షుడి ప్రమాణ స్వీకార ఉత్సవంలో పాల్గొనడానికి, టెహ్రాన్ వచ్చి హత్యకు గురయ్యాడు. దానికి ప్రతిగా ఇజ్రాయిల్‌పై పరిమిత మిస్సైల్ దాడి చేసినా, ఇరాన్ ఆ సమాచారం అమెరికాకు, దాని మిత్రదేశాలకు ముందే ఇచ్చింది.

### ఇజ్రాయిల్ టెర్రరిజం

ప్రపంచమంతా ఒక పద్ధతి ప్రకారమే నడవాలని ప్రకటించుకునే, ఈ పాశ్చాత్య దేశాల, నాయకులు-ముఖ్యంగా మాజీ వలసాధిపత్య దేశాలు-ఇరాన్ అంతర్జాతీయ సూత్రాలను ఉల్లంఘించిందని, దాని పర్యవసానాలు తప్పవని రంకెలు వేస్తున్నాయి. ఇజ్రాయిల్ నస్రుల్లాను హత్య చేసినప్పుడు, పేజర్లు వాకీటాకీలు పేల్చి హిజ్బుల్లా సభ్యుల, పౌరుల ప్రాణాలు తీసినప్పుడు, ఆమోద ప్రాయంగా వీరే తలలాడించారు. అటువంటి రహస్య పేలుడు పనిముట్లను వాడటాన్ని అంతర్జాతీయ చట్టాలు నిషేధించాయి. లెబనాన్‌లో జరిగిన ఈ పేలుళ్లను, ఒక విధమైన టెర్రరిజం అని ఒక మాజీ సిఐఏ డైరెక్టర్ లియో పానట్టా అన్నాడు. సప్లై చెయిన్ల ద్వారా ఉగ్రవాద చర్యలు జరిగితే, ఇక తర్వాత తరువాత ఏం జరుగుతుందో? అని ప్రజలు భయభ్రాంతులవుతారని ఆయన అన్నాడు.

# ఆలయాలపై దాడులు జరుగుతున్నా చర్యలేవీ

## కాంగ్రెస్ సర్కార్ తీరుపై మండిపడ్డ ఈటెల

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

గత నెల రోజులలో.. తెలంగాణాలో 6 హిందూ దేవాలయాలపై దాడులు జరగడంపై నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలని మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ అన్నారు. ఇంతకన్నా దారుణం ఉంటుందా అని అన్నారు. దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం సిగ్గుచేటన్నారు. సికింద్రాబాద్ లో ముత్యాలమ్మ అమ్మవారి విగ్రాహాన్ని ధ్వంసం చేసిన వాడు, చావు దెబ్బలు తిని అరెస్ట్ అయిన తరువాత కూడా ఏమి మారకుండా హాస్పిటల్ లో నుండి సోషల్ మీడియాలో విద్వేష పూరిత పోస్టులు పెట్టగలిగిండు అంటే.. ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థం అవుతుందని అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ సర్కార్ పై ఈటెల రాజేందర్ విమర్శలు గుప్పించారు. ప్రజల దృష్టిలో.. హిందూ సమాజానికి ఈ ప్రభుత్వం రక్షణ ఇవ్వగలదనే నమ్మకం కోల్పోయిందని అన్నారు. ఈ మతోన్మాద దాడులకు, ప్రభుత్వ చేతగానితనానికి నిరసనగా ప్రజలు సికింద్రాబాద్ బంద్ కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఈటెల ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తోణం ఆలయ విధ్వంసలకులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

# జగద్గిరిగుట్ట సిఐ కి శుభాకాంక్షలు తెలిపిన. కుమార్ యాదవ్.




**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి :**

జగద్గిరిగుట్ట సీఐగా నూతనంగా నియమితులైన సిఐ కే. నరసింహ ని శుక్రవారం ఏడు డివిజన్లకు సెంట్రింగ్ యూనియన్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చి జగద్గిరిగుట్టలో నివాసం ఉంటూ చిన్నాచితక పనులు చేసుకునే సెంట్రింగ్ కార్మికుల పట్ల పోలీస్ అధికారులు సానుకూలంగా స్పంది ంచి వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కే.కృష్ణ, కేశవులు,దుబాయ్ రాజు, బాలస్వామి,రెడ్డి ,సెంట్రింగ్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ కు అంతరాయం - ఏఈ రాములు:

ఇబ్రహీంపట్నం, అక్షిత ప్రతినిధి : నేడు తొర్రూర్ సబ్ స్టేషన్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం ఉండటం వలన స్వల్ప వ్యవధిలో విద్యుత్ అంతరాయం జరగనున్నదని ఇంజాపూర్ ఏఈ రాములు శుక్రవారం నాడు ఒక ప్రకటనలో ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాగన్నగూడ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న 11కె.వి మునుగనూరు ఫీడర్ లోని బ్యాంక్ కాలనీ, టెలిఫోన్ కాలనీ, రామానుజా నగర్ , యాదాద్రి నగర్, మల్లికార్జున నగర్, ఆదర్శ్ నగర్, ప్రగతి నగర్, వడ్డెర బస్తి, అంజనపురి, శనీశ్వర టెంపుల్, గణేష్ నగర్, శివ సాయి రామ్ నగర్ లాల్లో చెట్ల కొమ్మల తొలగింపు, మెయింటెనెన్స్ పనుల మరమ్మత్తు కార్యక్రమం నిర్వహించడం వలన మధ్యాహ్నం 1:30 నుండి 3:30 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం జరగనుందని తెలిపారు. ఈ విద్యుత్ అంతరాయమునకు కోరారు.

# మునిపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ ..జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్





## మునిపల్లి గ్రామాన్ని సందర్శించి మండలం పరిధి లోని రౌడీలు, కేడిలు, సస్పెక్ట్ లను తనిఖీ .

**సంగారెడ్డి అక్టోబర్ 18 అక్షిత బ్యూరో:**

జిల్లా పరిధిలోని మునిపల్లి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తనిఖీ చేశారు. అనంతరం , ఏస్ హెచ్ ఓ లు విలేజ్ విజిటింగ్స్ చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీలు, కేడిలు, సస్పెక్ట్ ల ఇండ్ల వద్దకు ఎస్పీ నేరుగా వెళ్ళి తనిఖీ చేసి వారితో మాట్లాడుతూ ప్రస్తుతం వారి జీవన విధానం, వారు చేస్తున్న పని/ఉద్యోగం గురించి అడిగి తెలుసుకున్నారు. గతంలో చేసిన తప్పులను తిరిగి పునరావృతం చేయకుండా సత్:ప్రవర్తన కలిగి సాధారణ జీవన విధానాన్ని కలిగి ఉండాలని సూచించారు. సత్:ప్రవర్తన కలిగి ఉన్నట్లయితే హిస్టరీ షీట్లను తీసివేయడం జరుగుతుందన్నారు. అనంతరం మునిపల్లి గ్రామాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ యువతతో మాట్లాడారు. యువత చెడు వ్యసనాలను అలవాటు చేసుకోవద్దని, విద్యావంతులు ఇతరులకు మార్గదర్శకంగా ఉండాలని సూచించారు. చదువు పూర్తయిన అనంతరం జాబ్ కు ప్రయత్నం చేస్తూ, కలిసి చదువుకొని, ఉద్యోగం సాధించి ఆదర్శంగా ఉండాలని అన్నారు. గ్రామాలలో గ్రంథాలయాల ఏర్పాటుకు గ్రామ పెద్దలు సహకరించాలని సూచించారు. గంజాయి, నిషేధిత ఇతర మాదక ద్రవ్యాల వినియోగానికి దూరంగా వుండాలని, గ్రామ రక్షణ, దొంగతనాల నివారణకు సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఈ విజిటింగ్ లో ఎస్పీ వెంబడి అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, కొండాపూర్ ఇన్స్పెక్టర్స్ చంద్రయ్య, మునిపల్లి ఎస్ఐ , సిబ్బంది ఉన్నారు.

# చేర్యాల రెవెన్యూ డివిజన్ కై ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం..జేపీసీ చైర్మన్ డా,ఆర్ పరమేశ్వర్



**చేర్యాల అక్టోబర్18 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం ఐక్యంగా పోరాడుతామని జేఏసీ చైర్మన్ డా, ఆర్ పరమేశ్వర్ తెలిపారు. శుక్రవారం చేర్యాల మండల కేంద్రంలో వాసవి గార్డెన్ లో ఏర్పాటు చేసిన చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ సమావేశానికి జేఏసీ వైస్ చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేర్యాల ప్రాంత అస్తిత్వం కోసం గత ఎనిమిది సంవత్సరాలుగా అనేక ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు చేసినప్పటికీ 10 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం చేర్యాల ప్రాంతాన్ని కుక్కలు చింపిన విస్తారు లాగా విడదీసి తీవ్ర అన్యాయం చేసిందని, ఈప్రాంత ఓట్లతో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి డివిజన్ అంశాన్ని ఏమాత్రం పట్టించకపోవడం వల్లనే తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. చేర్యాల రెవెన్యూ సాధన కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధపడి త్వరలో జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి తో కలిసి మంత్రులను కలుస్తామని తెలిపారు. చేర్యాల ప్రాంతం కోసం అన్ని రాజకీయ పార్టీలు జేఏసీలో భాగస్వాములై కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జేఏసీ చైర్మన్ గా రామగళ్ల పరమేశ్వర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు కామిడి జీవన్ రెడ్డి, అందె అశోక్, ఉడుముల భాస్కర్ రెడ్డి, అందె బీరయ్య, మల్లిగారి యాదగిరి, ఒగ్గు రాజు, ఆవుశర్ల యాదయ్య, బస్వగళ్ల సిద్దయ్య, గద్దల మహేందర్, దాసరి శ్రీకాంత్, భూమిగారి రాజేందర్, ఆడెపు నరేందర్, ఓరుగంటి శంకర్, అందె నాని , ఈరి భూమయ్య, పందిళ్ల నర్సయ్య, పాల లక్ష్మీనారాయణ, సనాది భాస్కర్, రాగుల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రాజేశం, జంగిలి యాదగిరి,అంబటి అంజయ్య, రామగళ్ల నరేష్, మల్లిగారి పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు రేపటికల్లా శనివారం ప్రారంభించాలి

**సూర్యాపేట అక్షిత బ్యూరో**

రేపటికల్లా శనివారం జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శు క్రవారం కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లాలోని తహసీల్దార్ లు ఎంపీడీఓ లు, ఎ ఓ లు,పి ఎ సి ఎస్ అధికారులు, ఐకేపీ సిబ్బంది, ఏపీఎం లతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అదనపు కలెక్టర్ బి ఎస్ లత తో కలిసి వెబెక్స్ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం గురించి సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలకు వచ్చేటప్పుడు ధాన్యాన్ని పూర్తిగా ఎండబెట్టుకుని రావాలని, తేమ శాతం 17 ఉండేటట్లు చూడాలని, తాలు లేకుండా చూసుకోవాలని, సన్న వడ్లు, దొడ్డు వడ్లు వేరువేరుగా కొనుగోలు కేంద్రానికి తీసుకొని రావాలని, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కావలసిన మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, వేయింగ్ మిషన్, గన్ని సంచులు, తదితర ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు.

# నిరంతరాయంగా పరిశు భ్రమైన మంచి నీటి సరఫరా జరగాలి : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

గ్రామాలలో అంతరాయం లేకుండా పరిశుభ్రమైన మంచినీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మిషన్ భగీరథ శాఖ వరంగల్ జిల్లా వారి ఆధ్వర్యంలో గ్రామ మంచినీటి సాహాయకులకు చేతిపంపులు మరమ్మత్తుల, నిర్వహణ శిక్షణ కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డి ఈ డి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల్లో నీటి సరఫరాలో అంతరాయం ఉన్న ప్రాంతాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని, లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతు చేసి నీటి సరఫరా పునరుద్ధరించాలని తెలిపారు. నీరు ఎక్కడా కలుషితం కాకుండా జాగ్రత్త వహించాలన్నారు. మంచి నీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని సూచించారు. తాగునీరు కలుషితమైతే ప్రజలు అనారోగ్యం పాలవుతారని, దాన్ని దృష్టిలో ఉంచుకొని సరఫరాను నిత్యం పర్యవేక్షించాలన్నారు. నీటి నాణ్యత, లీకేజీలు, ట్యాంకుల శుభ్రత, చేతి పంపులు, సింగిల్ ఫేజ్ , త్రీ ఫేజ్ మోటార్ల నిర్వహణ తదితర అంశాలపై రాయపర్తి మండల నీటి సహాయకులకు శిక్షణనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో జి కిషన్, మిషన్ భగీరథ ఏ ఈ వై అనుష, గ్రీడ్ ఏఈ పీహెచ్ నిశాంక్, మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పాల్గొని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 13 మంది లబ్ధిదారులకు మంజూరైన 13,01,508 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు క్రిష్ణారెడ్డి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్, గోవర్ధన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మహేందర్ రెడ్డి మచ్చ ఎ పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లీ..

**అక్షిత ప్రతినిధి :**

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. టెస్ట్ క్రికెట్‌లో 9 వేల పరుగుల మైలురాయిని పూర్తి చేసుకున్నాడు. ఈ ఘనతను అందుకున్న భారత నాలుగో బ్యాటర్‌గా చరిత్రకెక్కాడు. న్యూజిలాండ్‌తో బెంగళూరు వేదికగా జరుగుతున్న తొలి టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో విరాట్ కోహ్లీ హాఫ్ సెంచరీ చేయడం ద్వారా ఈ ఫీట్ సాధించాడు. న్యూజిలాండ్ బౌలర్ విలియమ్ వేసిన 42 ఓవర్‌లో సింగిల్ తీసిన కోహ్లీ టెస్ట్‌ల్లో 9000 పరుగుల మైలురాయిని పూర్తి చేసుకున్నాడు. 53 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ఈ ఫీట్ సాధించాడు. టీమిండియా తరఫున టెస్ట్‌ల్లో అత్యధిక పరుగులు చేసిన జాబితాలో సచిన్ టెండూల్కర్(15921), రాహుల్ ద్రవిడ్(13265), సునీల్ గవాస్కర్(10122) విరాట్ కోహ్లీ కన్నా ముందున్నారు. అయితే 9వేల పరుగుల మైలురాయిని అందుకున్న స్లోయెస్ట్ బ్యాటర్‌గా కోహ్లీ అప్రతిష్టను మూటగట్టుకున్నాడు. కోహ్లీ 197 ఇన్నింగ్స్‌ల్లో 9వేల పరుగుల మైలురాయిని అందుకుంటే.. రాహుల్ ద్రవిడ్ 176 ఇన్నింగ్స్‌ల్లో, సచిన్ టెండూల్కర్ 179 ఇన్నింగ్స్‌ల్లో, సునీల్ గవాస్కర్ 192 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఫీట్ సాధించారు. ఇక అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక 50 ప్లస్ రన్స్ చేసిన రెండో బ్యాటర్‌గా విరాట్ కోహ్లీ నిలిచాడు. ఇప్పటి వరకు 596 ఇన్నింగ్స్‌లు ఆడిన కోహ్లీ 221 సార్లు 50 ప్లస్ రన్స్ చేశాడు.



ఈ జాబితాలో సచిన్ టెండూల్కర్ 264 ఫిఫ్టీ ప్లస్ స్కోర్లతో టాప్‌లో కొనసాగుతున్నాడు. నెంబర్-3లో విరాట్ కోహ్లీకి ఇదే ఫస్ట్ హాఫ్ సెంచరీ కావడం విశేషం. ఈ టెస్ట్‌కు ముందు విరాట్ కోహ్లీ మూడో స్థానంలో 6 మ్యాచ్‌లు ఆడి 97 పరుగులే చేశాడు. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లోనూ డకౌటయ్యాడు. దాంతో అతన్ని మూడో స్థానంలో పంపించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. కానీ రెండో ఇన్నింగ్స్‌లో కోహ్లీ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. సర్ఫరాజ్ ఖాన్‌తో కలిసి మూడో వికెట్‌కు 136 పరుగులు జోడించాడు.

ఈ మ్యాచ్‌లో టీమిండియా పోరాడుతోంది. 356 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా మూడో రోజు ఆట ముగిసే సమయానికి 49 ఓవర్లలో 3 వికెట్లకు 231 పరుగులు చేసింది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ(63 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్‌తో 52), స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ(102 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్‌తో 70), సర్ఫరాజ్ ఖాన్(78 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లతో 70 బ్యాటింగ్) హాఫ్ సెంచరీలతో సత్తా చాటారు. సెంచరీ దిశగా సాగిన విరాట్ కోహ్లీ.. మూడో రోజు ఆటలోని చివరి బంతికి కీపర్ క్యాచ్‌గా వెనుదిరిగాడు. న్యూజిలాండ్ బౌలర్లలో ఆజాజ్ పటేల్ రెండు వికెట్లు తీయగా.. గ్లేన్ ఫిలిప్స్ ఓ వికెట్ పడగొట్టాడు. టీమిండియా ఇంకా 125 పరుగుల వెనుకంజలో ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా 46 పరుగులకు ఆలౌటవ్వగా.. న్యూజిలాండ్ 402 పరుగుల భారీ స్కోర్ చేసిన విషయం తెలిసిందే.

## ఆట



# స్టన్నింగ్ షాట్‌తో ఆకట్టుకున్నాడు

**అక్షిత ప్రతినిధి :**

టీమిండియా యువ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ స్టన్నింగ్ షాట్‌తో ఆకట్టుకున్నాడు. న్యూజిలాండ్‌తో బెంగళూరు వేదికగా జరుగుతున్న తొలి టెస్ట్‌లో సర్ఫరాజ్ ఖాన్ కళ్లు చెదిరే ర్యాంప్ షాట్ ఆడాడు. తొలి ఇన్నింగ్స్‌లో డకౌటైన సర్ఫరాజ్ ఖాన్.. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం హాఫ్ సెంచరీతో ఫామ్‌లోకి వచ్చాడు. విరాట్ కోహ్లీతో కలిసి మూడో వికెట్‌కు 136 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. వికెట్‌పై బ్రేక్ డ్యాన్స్ చేస్తూ బంతిని బౌండరీకి తరలించాడు. టీ20 తరహా బ్యాటింగ్‌తో న్యూజిలాండ్ బౌలర్లపై విరుచుకుపడిన సర్ఫరాజ్ ఖాన్.. 42 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అయితే విలియమ్ ఓ రూర్కే వేసిన 27వ ఓవర్‌లో సర్ఫరాజ్ ఖాన్ ఆడిన ఓ షాట్ నెట్టింట వైరల్‌గా మారింది. 'ఇదెక్కడి షాట్ రా అయ్యా'అంటూ నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. ఈ ఓవర్ చివరి బంతిని విలియమ్ లో-బౌన్సర్‌గా వేయగా.. సర్ఫరాజ్ ఖాన్ వెనక్కి వంగా అప్పర్ కట్ షాట్ ఆడాడు. దాదాపు నేలకు తాకేలా కిందికి వంగి ఆడిన ఈ షాట్.. అందర్నీ ఆశ్చర్యపరిచింది. బంతి కీపర్ తలపై నుంచి బౌండరీ దూసుకెళ్లింది. ఈ షాట్ చూసి అందరూ అవాక్కయ్యారు. ప్రస్తుతం ఈ షాట్‌కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. పిచ్ బ్రేక్ డ్యాన్స్ చేస్తున్నాడని నెటిజన్లు సెటైర్లు పేల్చుతున్నారు. ఇదే ఓవర్ నాలుగో బంతిని సర్ఫరాజ్ ఖాన్ అప్పర్ కట్‌తోనే సిక్సర్ బాదాడు. 7 ఫోర్లు, 3 సిక్సర్లతో సర్ఫరాజ్ ఖాన్ వేగంగా పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా పోరాడుతోంది. 356 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా మూడో రోజు ఆట ముగిసే సమయానికి 49 ఓవర్లలో 3 వికెట్లకు 231 పరుగులు చేసింది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ(63 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్‌తో 52), స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ(102 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్‌తో 70), సర్ఫ్రాజ్ ఖాన్(78 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లతో 70 బ్యాటింగ్) హాఫ్ సెంచరీలతో సత్తా చాటారు. సెంచరీ దిశగా సాగిన విరాట్ కోహ్లీ.. మూడో రోజు ఆటలోని చివరి బంతికి కీపర్ క్యాచ్‌గా వెనుదిరిగాడు. న్యూజిలాండ్ బౌలర్లలో ఆజాజ్ పటేల్ రెండు వికెట్లు తీయగా.. గ్లేన్ ఫిలిప్స్ ఓ వికెట్ పడగొట్టాడు. టీమిండియా ఇంకా 125 పరుగుల వెనుకంజలో ఉంది.

# ఐపీఎల్ 2025కి ధోనీ దూరం!

**అక్షిత ప్రతినిధి :**

టీమిండియా దిగ్గజ కెప్టెన్, చెన్నై సూపర్ కింగ్స్ మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోనీ అప్‌కమింగ్ ఐపీఎల్ సీజన్ ఆడటంపై సందేహాలు నెలకొన్నాయి. ఐపీఎల్ 2025 సీజన్ ఆడే విషయంపై ధోనీ ఎలాంటి స్పష్టత ఇవ్వలేదని చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) వర్గాలు పేర్కొన్నాయి. జట్టులో కొనసాగే విషయంపై ధోనీని సంప్రదించినా.. అతను అందుబాటులోకి రాలేదని సీఎస్‌కే సీఈవో కాశీ విశ్వనాథ్ తెలిపారు. ధోనీని కలిసి అతని అభిప్రాయం తెలుసుకున్న తర్వాత తుది నిర్ణయం తీసుకుంటామని కాశీ విశ్వనాథ్ చెప్పారు. ధోనీ కోసమే చెన్నై సూపర్ కింగ్స్ బీసీసీఐపై ఒత్తిడి చేసింది. పక్కకు పెట్టిన ఓ పాత ఐపీఎల్ నిబంధనను మళ్లీ అమలు చేసేలా చేసింది. అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు భారత దేశవాళీ క్రికెట్‌కు దూరమై ఐదు సంవత్సాలు పూర్తయిన ఆటగాళ్లను అనామక ఆటగాళ్లుగా పరిగణించే పాత రూల్‌ను సీఎస్‌కే ఒత్తిడి మేరకు బీసీసీఐ మళ్లీ ప్రవేశపెట్టింది. దాంతో చెన్నై సూపర్ కింగ్స్‌కు ధోనీని అనామక ఆటగాడిగా రూ. 4 కోట్లు చెల్లించి రిటైన్ చేసుకునే వెసులుబాటు కలిగింది. ధోనీ కోసమే ఈ రూల్‌ను మళ్లీ ప్రవేశపెట్టినట్లు కూడా జోరుగా ప్రచారం జరిగింది. దాంతో ఐపీఎల్ 2025 సీజన్ ధోనీ ఆడటం ఖాయమని అంతా అనుకున్నారు. కానీ కాశీ విశ్వనాథ్ వ్యాఖ్యలు ధోనీ అభిమానుల్లో ఆందోళన రేకెత్తిస్తున్నాయి. ప్రస్తుతం 43 ఏళ్ల వయసులో ఉన్న ధోనీ.. మోకాలి నొప్పితో బాధపడుతున్నాడు. ఐపీఎల్ 2024 సీజన్ ముగిసిన వెంటనే ముంబైలో సర్జరీ కూడా చేసుకున్నాడు. కానీ అతను పూర్తి ఫిట్‌గా లేడనే వార్తలు వస్తున్నాయి. మునపటిలా వికెట్ కీపింగ్ చేయకపోవడంతో పాటు రన్నింగ్ చేయలేకపోతున్నాడని, వయసు రీత్యా వచ్చిన సమస్యలని ప్రచారం జరుగుతోంది. ఐపీఎల్ వీడ్కోలుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, రిటెన్షన్ రూల్స్ వచ్చిన తర్వాతే ఆడేది? ఆడనది చెబుతానని ఓ ప్రైవేట్ కార్యక్రమంలో ధోనీ చెప్పుకొచ్చాడు. బీసీసీఐ ఇప్పటికే రిటెన్షన్ రూల్స్ ప్రకటించడంతో పాటు ఐపీఎల్ 2025 మెగా వేలాన్ని నవంబర్ 30న నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. ఆరుగురి ఆటగాళ్లను రిటైన్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. టీమ్స్ పర్స్ వాల్యూను రూ. 120 కోట్లు పెంచిన బీసీసీఐ.. ఆరుగురి ఆటగాళ్లను రిటైన్ చేసుకోవాలంటే వరుసగా రూ. 18 కోట్లు, రూ. 14 కోట్లు, రూ. 11 కోట్లు, రూ. 18 కోట్లు, రూ. 14 కోట్లు, రూ. 4 కోట్లు చెల్లించాలని పేర్కొంది. గరిష్టంగా ఐదుగురు ఆటగాళ్లను, ఇద్దర్నీ అనామక ప్లేయర్లను తీసుకోవాలని పేర్కొంది. అక్టోబర్ 31లోపు రిటెన్షన్ జాబితాలను సమర్పించాలని ఫ్రాంచైజీలను ఆదేశించింది. అయితే ధోనీ నుంచి ఎలాంటి స్పష్టత రాకపోవడంతో రిటెన్షన్ లిస్ట్‌పై సీఎస్‌కే మల్లగుల్లాలు పడుతోంది.



# 25 వేల పాయింట్ల దిగువకు నిఫ్టీ

## 318 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్

## ఐటీ, వాహన షేర్లలో భారీగా అమ్మకాలు

**ముంబై, అక్షిత ప్రతినిధి :**



స్టాక్ మార్కెట్ల నష్టాల పరంపర కొనసాగుతున్నది. అంతర్జాతీయ మార్కెట్లు బలహీనంగా ట్రేడవుతుండటం, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు పెట్టుబడులను ఉపసంహరించుకుంటూ పోతుండటంతో ఐటీ, వాహన రంగ షేర్లు కుదేలయ్యాయి. ఫలితంగా ప్రారంభంలో లాభపడిన సూచీలు మధ్యాహ్నం తర్వాత నష్టాల్లోకి జారుకున్నాయి. గ్లోబల్ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలు నష్టాలను మరింత పెంచాయి. ఇంట్రాడేలో 500 పాయింట్ల వరకు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 318 పాయింట్లు నష్టంతో 81,501.36 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ 25 వేల మార్క్‌ను కోల్పోయింది. మార్కెట్ ముగిసే సమయానికి 86.05 పాయింట్ల నష్టంతో 24,971.30 వద్ద ముగిసింది. కార్పొరేట్ల నిరుత్సాహక ఫలితాలకు తోడు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆదాయ వృద్ధిలో అంచనాలను తగ్గించడం మదుపరుల్లో సెంటిమెంట్‌ను ప్రభావితం చేసిందని జియోజిట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. నిఫ్టీ వరుసగా రెండోరోజు నష్టాల్లోకి జారుకున్నదని%ొ%అమెరికా సూచీలు కదంతొక్కినప్పటికీ ఆసియా, యూరప్ సూచీలు నష్టపోవడం దేశీయ మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపాయన్నారు.


www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

## బిజినెస్..

# జావా 42 ఎఫ్‌జే బైకు ప్రారంభ ధర రూ.1.99 లక్షలు

**హైదరాబాద్,**

ప్రీమియం మోటర్‌సైకిళ్ల తయారీ సంస్థ జావా యెజ్డీ మోటర్‌సైకిల్.. తాజాగా మరో మాడల్‌ను రాష్ట్ర మార్కెట్లోకి విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా స్పోర్ట్స్ బైకులను పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని నూతన 350 జావా 42 ఎఫ్‌జేను అందుబాటులోకి తీసుకొచ్చింది. నాలుగు రకాల్లో లభించనున్న ఈ బైకు రూ.1.99 లక్షల నుంచి రూ.2.23 లక్షల మధ్యలో లభించనున్నది. ఈ సందర్భంగా జావా యెజ్డీ కో-ఫౌండర్ అనుపమ్ తరేజా మాట్లాడుతూ.. ప్రస్తుతం తెలంగాణలో 12 షోరూంలు ఉండగా, వచ్చే ఏడాది కాలంలో మరో 3 షోరూంలను కొత్తగూడెం, గద్వాల్, షాద్‌నగర్‌లలో ప్రారంభించాలనుకుం టున్నట్లు చెప్పారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో 8 షోరూంలను నెలకొల్పబోతున్నట్లు ఆయన ప్రకటించారు.



# విప్రో 1:1 బోనస్ షేరు

**న్యూఢిల్లీ,**

దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన విప్రో ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను రూ.3,208.8 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.2,646.3 కోట్ల కంటే 21.2 శాతం అధికం. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.22,516 కోట్ల నుంచి రూ.22,301 కోట్లకు పడిపోయింది. మరోవైపు సంస్థ షేరుహోల్డర్లకు శుభవార్తను అందించింది. రూ.2 ముఖ విలువ కలిగిన ప్రతిషేరుకు మరో షేరును బోనస్‌గా అందిస్తున్నట్లు ప్రకటించింది. రికార్డు తేది నాటికి అర్హత కలిగిన ఈక్విటీ వాటాదారులుగా ఉండాల్సి ఉంటుందని పేర్కొంది. ఈ సందర్భంగా కంపెనీ సీఈవో, ఎండీ శ్రీని పైల్లె మాట్లాడుతూ..ఆదాయ, బుకింగ్, మార్జిన్లలో అంచనాలకుమించి రాణించినట్లు చెప్పారు. బిలియన్ డాలర్ల కంటే అతిపెద్ద ఒప్పందాలు కుదుర్చుకున్నటు చెప్పారు.

wipro

# రైతు కంట్లో కారం కొట్టిన గాలివాన బీభత్సం

## వందలాది ఎకరాలలో నేలకొరిగిన పంట పొలాలు





**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలో శుక్రవారం రోజు వచ్చిన గాలి వాన బీభత్సానికి వందలాది ఎకరాలలో వరి పొలాలు నేలకొరిగాయి. మగాడి పొలాలు ఇని పాలు పోసుకునే దశలో ఒక్కసారి గాలి వాన బీభత్సం సృష్టించడంతో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంట నేలపాలైంది. మండలంలోని పలు గ్రామాలలో ఎక్కడ చూసినా నేలకు ఒరిగి ఉన్న పంట పొలాలు దర్శనమిస్తున్నాయి. ఏది ఏమైనా ఈసారి వానాకాలం పంట చేతికి వచ్చేంతవరకు కూడా నమ్మకం లేని పరిస్థితి ఏర్పడ్డది. లక్షల్లో పెట్టుబడి పెట్టిన రైతుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ప్రభుత్వ అధికారులు సర్వే నిర్వహించి రైతులకు నష్టపరిహారం ఇచ్చేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు.

# నాంపల్లి వ్యవసాయ నూతన అధికారిగా బండారు శివకుమార్

**నాంపల్లి, అక్షిత న్యూస్:**



మండల నూతన వ్యవసాయ అధికారి గా బండారు శివ కుమార్ శుక్రవారం భాద్యతలు స్వీకరించారు. అనంతరం మండల కేంద్రంలో స్థానిక ఎరువుల దుకాణాలను సందర్శించి కల్తీ నాణ్యత లేని ఎరువులు విత్తనాలు లేదా పురుగు మందులు అమ్మిన డీలర్ల పై చట్టరీత్యా కఠిన చర్యలు క్రిమినల్ కేసులు నమోదు చేయబడుతాయి అని డీలర్లకు హెచ్చరించడం జరిగింది. రైతులు అధీకృత లైసెన్సు పొందిన డీలర్లు వద్దనే విత్తనాలు ఎరువులు పురుగుమందులు కొనుగోలు చేయాలిఅని కోనుగోలు అనంతరం రశీదు లను జాగ్రత్తగా ఉంచుకోవాలి అని రైతులకు ఆయన తెలిపారు.

# ఎమ్మెల్యే వేముల వీరేశం కలిసిన కాంగ్రెస్ నాయకులు

**- ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన గ్రామ ప్రజలు**





**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

మండలంలోని లక్ష్మాపురం గ్రామం నుండి కొత్తగూడెం గ్రామం వరకు నూతన రోడ్డు నిర్మించడానికి ప్రభుత్వం కోటి రూపాయలను మంజూరు చేస్తూ ప్రొసీడింగ్స్ విడుదల చేయడంతో గ్రామంలో హర్షాతిరేకలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ను ఆయన క్యాంపు కార్యాలయంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకొని సత్కరించి కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం గ్రామ మాజీ సర్పంచ్ చిల్లర కైలాసం, నాయకులు శంభాల వెంకటేశం తదితరులు ఉన్నారు.

**30 సంవత్సరాల కల నెరవేరింది - కాంగ్రెస్ పార్టీ నాయకులు శంభాల వెంకటేష్**

స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం చరవతో 30 సంవత్సరాల కల నెరవేరింది. గ్రామానికి వెళ్లడానికి సరైన రోడ్డు లేక చాలా ఇబ్బందులు ఇబ్బందులు పడ్డాం. ఎమ్మెల్యే వేముల వీరేశం పట్టుదలతో మా గ్రామాన్ని గ్రామపంచాయతీగా ఏర్పాటు చేశారు. మా ఊరు అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని మేము సంపూర్ణంగా స్వాగతిస్తూ, ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నాం. రోడ్డు నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు చేస్తూ మా ఆశలు నెరవేర్చారు.

# గండికుంటను గ్రామ పంచాయతీగా మార్చాలని కొమ్మూరికి వినతి



చేర్యాల అక్టోబర్ 18 అక్షిత ప్రతినిధి: చేర్యాల మండలంలోని నాగపురి గ్రామ సమస్యలపై శుక్రవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు మండల నాయకులతో కలిసి జనగామ డిసిసి అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి తో నాయకులు మాట్లాడుతూ ముఖ్యంగా నాగపురి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గండికుంటను నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే నాగపురి నుండి దూదేకులపల్లి నాలుగు కిలోమీటర్లు ఉన్న రోడ్డుకు బీటీ రోడ్డు మంజూరు చేయించాలని కోరినట్లు తెలిపారు. ఈ విషయాలపై ప్రతాప్ రెడ్డి సానుకూలంగా స్పందించి త్వరలో గండికుంటను గ్రామ పంచాయతీ మరియు బిటి రోడ్డును సాంక్షన్ చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కొమ్మూరిని కలిసిన వారిలో కాంగ్రెస్ చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మరియు నాగపురి గ్రామ శాఖ అధ్యక్షులు చెన్నమల్లు బాబు, సీనియర్ నాయకులు భీమ లక్ష్మణ్, కొమురవెల్లి మాజీ డైరెక్టర్ చిరుమళ్ళ నరసింహులు, నల్ల పోచమ్మ చైర్మన్ తదితరులు ఉన్నారు.

# జోరుగా అక్రమ నిర్మాణాలు... మొద్దు నిద్రలో రెవెన్యూ అధికారులు.








## జీవో 59 పేరుతో ప్రభుత్వ భూములను కాజేస్తున్న కబ్జాదారులు..

## ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డు మాయం పర్దాల చాటున కాంపౌండ్ వాల్ నిర్మాణం..

## 59 జీవో రిజిస్ట్రేషన్స్ ఒక చోటా నిర్మాణాలు మరోచోట

## రెవెన్యూ కింది స్థాయి సబ్బంది ముడుపులతో సరిపెడుతున్నట్లేనా.? అక్రమ నిర్మాణాలంటూ విమర్శలు వెల్లువ.

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి ఈ తత్తంగమంతా వీఆర్ఏల అనుసంధానంలో జరుగుతు న్నాయి అంటూ విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి రెవెన్యూ అధికారుల తీరు 59 జీవో పేరుతో ప్రభుత్వ భూములు కాజేస్తున్నా పట్టించుకోవడం లేదు,కింది స్థాయి సిబ్బంది చేతివాటంతోనే జోరుగా అక్రమనుర్మాణాలు సాగుతున్నాయంటూ 59 జీవో రిజిస్ట్రేషన్ కు గత ప్రభుత్వం 2020 సంవచ్చరం కటాఫ్ విధించి,అట్టి రిజిస్ట్రేషన్స్ కు 2020 లోపు రూమ్ కలిగి ఉండి టాక్స్,విద్యుత్ మీటర్ కనెక్షన్ తప్పని సరిగా పొంది ఉండాలి,ప్రభుత్వ నిబంధనలను ఉల్లంగిస్తున్న కొందరు అక్రమనిర్మాణదారులు ఒక చోట 59 జీవో అనుమతులు పొంది మరోచోట యధేచ్చగా అక్రమనిర్మాణాలు సాగిస్తున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదు,కింది స్థాయి సిబ్బంది చేతివాటం,అధికారుల పరోక్ష సహకారంతోనే ప్రభుత్వ భూముల్లో జోరుగా అక్రమనిర్మాణాలు సాగుతున్నాయి,గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమమాలకు చెక్ పెట్టేందుకు 59 జీవో నిర్మాణాలకు ప్రస్తుత ప్రభుత్వం బ్రేక్ వేసినా 59 జీవో పేరుతో యధేచ్చగా అక్రమనిర్మాణాలు జరుగుతున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంలేదంటూ విమర్శలు వినిపిస్తున్నాయి

**జోరుగా అక్రమనిర్మాణాలు**

దుండిగల్ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో కబ్జాదారుల చేతుల్లో ప్రభుత్వ భూములు హారతి కర్పూరంలా కరిగిపోతున్నాయి,విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్స్ పేరుతో ఒక్కో గ్రామానికి ఇద్దరి నుండి ముగ్గురు వీఆర్ఏలు ఉన్నా ప్రభుత్వ భూములకు రక్షణ కరువైయ్యింది వీఆర్ఏల కనస్నల్లోనే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయంటూ విమర్శలు వినిపిస్తున్నాయి,బౌరంపేట సర్వే నంబర్ 576/166 ప్రభుత్వ భూమిలో వాటర్ ప్లాంట్ వెనకాల ఒక నిర్మాణం,మరో షెడ్డు తోపాటు బెస్మేట్ నిర్మాణాలు,డిపి పల్లి సర్వే నంబర్ 120 ప్రభుత్వ భూమిలో పదుల సంఖ్యలో రూమ్స్,బెస్మేట్స్ నిర్మిస్తున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదు,సాయి పూజ కాలనీలో అనుమతులు లేకుండా ఏకంగా పిల్లర్లతో నిర్మాణం,చర్చి గల్లీలో మరో నిర్మాణం జరుగుతున్నా రెవెన్యూ అధికారులు కన్నెత్తి చూడడంలేదంటూ విమర్శలు వినిపిస్తున్నాయి.

**ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డు మాయం..**

డిపి పల్లి సర్వే నంబర్ 120./119 క్రికెట్ స్టేడియం ముందు గతంలో 150 గజాల్లో అక్రమనిర్మాణం చేపట్టగా గుర్తించిన రెవెన్యూ అధికారులు అక్రమనిర్మాణాన్ని కూల్చివేసి ప్రభుత్వ స్థలం అని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు,సదరు నిర్మాణదారుడు అధికారుల కళ్ళు కప్పి సూచిక బోర్డును మాయం చేయడంతోపాటు,తిరిగి అక్రమనిర్మాణం చేపడుతున్న రెవెన్యూ అధికారులు కన్నెత్తి చూడడంలేదు,దుండిగల్ మండల పరిధిలో ప్రభుత్వ భూముల్లో జోరుగా అక్రమనిర్మాణాలు జరుగుతున్నా ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ సిబ్బంది కాసులకు కక్కుర్తి పడుతూ అక్రమనిర్మాణదారులకు పరోక్షంగా సహకరిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి..

# అమ్మపాలెం దూదేకుల సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

**ఖమ్మం /అక్షిత బ్యూరో**



ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అమ్మపాలెంలో జిల్లా నాయకులు షేక్ గాలిబ్ పాషా ఆధ్వర్యంలో దూదేకుల/నూర్ భాషా సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా షేక్ హుస్సేన్ సాహెబ్ ఉపాధ్యక్షులుగా రంజాన్ సాహెబ్ కోశాధికారిగా షేక్ సైదులు కార్యనిర్వాహణ అధికారిగా లాల్ సైదులు ని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో సభ్యులుగా ఉస్మాన్ అన్వర్ పాషా సలీం హలీం నబి కరీం పాషా బాబు సాహెబ్ నజీరు లాలు సైదులు ఉన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని శాలవతో ఘనంగా సన్మానించారు.

# కేయూ వీసీగా ప్రతాప్ రెడ్డి

**వరంగల్, అక్షిత బ్యూరో:**



తెలంగాణలోని 9యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్లను ప్రభుత్వం నియమించింది. వీసీల నియమాక ఫైలుపై గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సంతకంచేశారు. ఈ మేరకు ప్రభుత్వం శుక్రవారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఉస్మానియా యూనివర్సిటీగా వీసీగాకుమార్, కాకతీయ యూనివర్సిటీ వీసీగా ప్రతాప్ రెడ్డి, మహాత్మాగాంధీ యూనివర్సిటీ వీసీగా అల్తాఫ్ హుస్సేన్, తెలంగాణ యూనివర్సిటీ వీసీగా యాదగిరి రావు, పాలమూరు యూనివర్సిటీ వీసీగా జీఎన్ శ్రీనివాస్, తెలుగు యూనివర్సిటీ వీసీగానిత్యనందరావు, శాతవాహన యూనివర్సిటీ వీసీగా ఉమేశ్ కుమార్, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ వీసీగా అల్దాస్ జానయ్య, కొండా లక్ష్మణ్ బాపూజీతెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వీసీగా ప్రొఫెసర్ రాజిరెడ్డినియామకం అయ్యారు. ఈ మేరకు తెలంగాణ సర్కార్ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

# మిర్యాలగూడ టూ టౌన్ అసిస్టెంట్ ఇంజనీర్ గా రవీందర్ రెడ్డి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



టీజిఎస్పీడిసిఎల్ (విద్యుత్) మిర్యాలగూడ టూ టౌన్ అసిస్టెంట్ ఇంజనీర్ గా రవీందర్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు త్రీపురారం మండల అసిస్టెంట్ ఇంజనీర్ గా పని చేసి బదిలీపై మిర్యాలగూడకు వచ్చారు. ప్రారంభంలో మిర్యాలగూడ సబ్ డివిజన్ కార్యాలయంలో సబ్ ఇంజనీర్ గా పని చేశారు. ఇంజనీర్లు, ఉద్యోగులు, కార్మికులు శుభాకాంక్షలు తెలిపారు.

# నెల ఆఖరుకు క్షేత్ర స్థాయి పనులు పూర్తి చేయాలి ..కలెక్టర్ నారాయణ రెడ్డి

**తిరుమలగిరి సాగర్, అక్షిత న్యూస్ :**

తిరుమలగిరి సాగర్ లో చేపట్టిన భూ సమస్యల పరిష్కారం పైలట్ ప్రాజెక్టులో చేపట్టిన క్షేత్రస్థాయి పనులన్నింటిని ఈనెలాఖరు నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి కోరారు. శుక్రవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో తిరుమలగిరి సాగర్ పైలట్ ప్రాజెక్టు లో పని చేస్తున్న తహసిల్దార్లు, సర్వేయర్లు, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. 20 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి చేపట్టిన పైలట్ ప్రాజెక్టులో పని చేస్తున్న అందరూ ఉద్యోగులకు ప్రాజెక్టు పనులు పూర్తయిన తర్వాత వారి ఉద్యోగ నిర్వహణలో సంతృప్తి మిగులుతుందని అన్నారు ఇప్పటివరకు దాదాపు మూడవ వంతు సర్వే పనులు పూర్తయ్యాయని, తక్కిన సర్వే పనులు నూటికి నూరు



శాతం ఈనెల 24 వరకు పూర్తి చేయాలని కోరారు. నూరు శాతం సర్వే పనులు పూర్తయిన తర్వాత ఈ నెలాఖరులోపు తహసిల్దార్లు వారికి సంబంధించిన పనిని సైతం పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని ,ముఖ్యంగా ఆన్లైన్, ఆఫ్ లైన్ సర్వే నంబర్లు నిర్ధారించడం వంటివి, పట్టాదారు పాసుపుస్తకం, పహానిల అప్డేషన్ వంటి వాటితో సిద్ధంగా ఉండాలన్నారు. అప్పటివరకు సర్వేయర్లు, రెవెన్యూ అధికారులు, ఫారెస్ట్ అధికారులు తిరుమలగిరి సాగర్ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. రెవెన్యూ అటవీ భూములకు సరిహద్దులను నిర్ధారించాలని, క్షేత్రస్థాయిలో పనులన్నింటిని ఈనెల 30 నాటికి పూర్తి చేయాలని కోరారు. భవిష్యత్తులో ఈ మండలంలో భూములకు సంబంధించిన విషయాలపై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా పారదర్శకంగా రికార్డులు ఉండాలని, ఫిర్యాదులు వచ్చిన సమాధానం ఇచ్చే విధంగా రెవెన్యూ యంత్రాంగం సిద్ధంగా ఉండాల్సిందిగా ఆయన సూచించారు . అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,డి ఎఫ్ ఓ రాజశేఖర్, ఆర్డిఓ సుబ్రమణ్యం సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాస్, తదితరులు హాజరయ్యారు



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com









# చిత్రసీమ అండతోనే ధైర్యంగా నిలబడ్డా

## కొండా సురేఖ వ్యాఖ్యలపై మరోమారు స్పందించిన సమంత



మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై సమంత మరోసారి స్పందించారు. తన వెబ్ సిరీస్ 'సిటాడెల్: హనీ బన్నీ' ప్రమోషన్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో దీని గురించి మాట్లాడారు. ఇటీవల చర్చనీయాంశమైన కొండా సురేఖ వ్యాఖ్యల గురించి ప్రస్తావించగా.... సమంత ఈవిధంగా స్పందించారు. 'ఈరోజు ఇక్కడ కూర్చోవడానికి ఎంతోమంది మద్దతు కారణం. చిత్రసీమకు చెందిన ప్రముఖుల ప్రేమ, నాపై వారికి ఉన్న నమ్మకమే నన్ను ఈ స్థాయిలో నిలబెట్టింది. వారు నాలో ధైర్యం నింపారు. కష్టాలను ఎదుర్కోవడంలో వారి మద్దతు నాకెంతో సాయపడింది. వారు నా పక్షాన నిలవకపోతే కొన్ని పరిస్థితులను అధిగమించేందుకు చాలా సమయం పట్టేది. నా చుట్టూ ఉన్నవారి నమ్మకం వల్లే సమస్యలను ఎదుర్కోగలిగాను' అని అన్నారు. ఆన్‌లైన్ ట్రోలింగ్‌లపై సమంత స్పందిస్తూ.. అలాంటి వాటి గురించి ఎక్కువ ఆలోచించను అని అన్నారు. 'ద్వేషపూరిత సందేశాలను స్వీకరించినప్పుడు వాటి ప్రభావం నాపై పడకుండా చూసుకుంటాను. దాన్ని పంపిన వారు కూడా అలాంటి బాధనే అనుభవించారేమో అని ఆలోచిస్తాను' అని తెలిపారు. ఇక తన అనారోగ్య కారణం వల్ల 'సిటాడెల్: హనీ బన్నీ'ను తిరస్కరించాలని భావించినట్లు సమంత చెప్పారు. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సిరీస్‌లో ఆమె స్పై ఏజెంట్‌గా నటించారు. దీని గురించి మాట్లాడుతూ.. దర్శకులు నన్ను ఈ సిరీస్ కోసం సంప్రదించగానే నేను చేయలేనని చెప్పాను. ఈ పాత్రను చేయగలనని నిజంగా అనుకోలేదు. దానికి సరిపోయే నలుగురు హీరోయిన్ల పేర్లను కూడా రాజ్ అండ్ డీకే కు సిఫార్సు చేశాను. వాళ్లు అయితే ఈ పాత్రకు కచ్చితంగా న్యాయం చేయగలరని చెప్పాను. నేను చేయలేనని వేడుకున్నా. అయినా వాళ్లు పట్టుబట్టి నాకోసం వేచిచూశారు. ఇప్పుడు సిరీస్ పూర్తయ్యాక ఇంత గొప్ప పాత్ర ఇచ్చిన దర్శకులకు థ్యాంక్స్ చెప్పాను. మరొకరిని తీసుకోకుండా నాతో చేయడం నా అదృష్టంగా భావించానని చెప్పారు. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో తెరకెక్కిన 'సిటాడెల్: హనీ బన్నీ'లో సమంత, వరుణ్ ధావన్‌లు ప్రధానపాత్రల్లో నటించారు. నవంబర్ 7 నుంచి అమెజాన్ ప్రైమ్ వేదికగా ఈ సిరీస్ అందుబాటులో ఉండనుంది.




# త్వరలోనే పట్టాలకెక్కనున్న ఓజి

అగ్ర కథానాయకుడు పవన్‌కల్యాణ్ సినిమాలు ఒకదానివెంట మరొకటి వరుసగా పునః ప్రారంభం అవుతున్నాయి. 'హరి హర వీరమల్లు' చిత్రీకరణ ఇప్పటికే ఊపందుకుంది. విజయవాడలో కీలక సన్నివేశాల్ని చిత్రీకరిస్తున్నారు. త్వరలోనే 'ఓజీ' సెట్‌లోకీ అడుగు పెట్టనున్నారు పవన్‌కల్యాణ్. సుజీత్ దర్శకత్వం వహిస్తున్న 'ఓజీ' చిత్రీకరణని పునః ప్రారంభించినట్టు నిర్మాణ సంస్థ ప్రకటించింది. రామోజీ ఫిల్మ్‌సిటీలో కథానాయకుడు లేని కొన్ని కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు. 'హరిహర వీర మల్లు' పూర్తయిన తర్వాత, పవన్‌కల్యాణ్ 'ఓజీ' సెట్లోకి అడుగు పెట్టనున్నారు. ఈ రెండు సినిమాలు వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ఎన్నికల కారణంగా గతేడాది వీటి చిత్రీకరణ నిలిచిపోయిన విషయం తెలిసిందే. వీటితోపాటు 'ఉస్తాద్ భగత్‌సింగ్' కూడా పూర్తి చేయాల్సి ఉంది పవన్. ఆయన ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే, మధ్యలో సినిమాలకి సమయం కేటాయిస్తున్నారు.

# బాహుబలి -3 ఉంటుంది

## తమిళనిర్మాత కె.ఈ జ్ఞానవేల్ ఆసక్తికర వ్యాఖ్యలు

బాహుబలి -3' గురించి తమిళనిర్మాత కె.ఈ జ్ఞానవేల్ రాజా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు సినిమా సత్తాచాటిన ఈ చిత్రం తమిళ వెర్షన్‌కు ఆయన నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమా రెండు భాగాలు సక్సెస్ సాధించి భారీ వసూళ్లు రాబట్టడంతో అభిమానులు పార్ట్ 3 కోసం ఎదురు చూస్తున్నారు. తాజాగా కేఈ జ్ఞానవేల్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ దీనిపై ఆసక్తికర కామెంట్ చేశారు. 'కంగువా' సీక్వెన్స్‌ల మధ్య గ్యాప్‌ను సమర్థిస్తూ 'బాహుబలి 3' ప్రస్తావనను తీసుకొచ్చారు. 'కంగువా' ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. 'గత వారం బాహుబలి మేకర్స్‌తో చర్చించాను. పార్ట్ 3 ప్లాన్ చేసే పనిలో ఉన్నారు. దానికంటే ముందు రెండు సినిమాలు ఉన్నాయి. వాటి తర్వాతే 'కల్కి 2', 'సలార్ 2' రిలీజ్ అవుతాయి' అని అన్నారు. దీంతో ఈ వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. 'బాహుబలి-3' కోసం వెయిటింగ్ అంటూ ప్రభాస్ ఫ్యాన్ సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. గతంలో కూడా రాజమౌళి ఒక సందర్భం లో బాహుబలి-3' గురించి మాట్లాడారు. దీని మూడో భాగం ఉంటుంది. 'బాహుబలి' చుట్టూ జరిగే ఎన్నో సంఘటనలు ఈసారి మీకు చూపించనున్నాం. దీనికి సంబంధించిన వర్క్ చేస్తున్నాం. మా నిర్మాత శోభు యార్లగడ్డ కూడా ఆసక్తిగా ఉన్నారు. అయితే ఈ సినిమా రావడానికి కాస్త సమయం పట్టొచ్చు. కానీ 'బాహుబలి' రాజ్యం నుంచి ఆసక్తికర వార్త అయితే కచ్చితంగా ఉంటుందని అన్నారు. ప్రస్తుతం రాజమౌళి..మహేశ్ సినిమాతో 'ఎస్‌ఎస్‌ఎంబీ29' చిత్రం చేయబోతున్నారు. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు, ఫొటో షూట్‌లు జరుగుతున్నాయి. అమెజాన్ అడవుల నేపథ్యంలో ఈ చిత్రం తెరకెక్కనుంది. ఈ చిత్రంలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు.







# సంక్రాంతికి మారిన గేమ్‌ఛేంజర్

## డిసెంబర్‌పై కన్నేసిన పలు సినిమాలు

సినిమాల విడుదలకు పండుగలే మెయిన్ టా÷-గ్గ÷ట్. సంవత్సరం సెకెండాఫ్‌లో దసరా, దీపావళి ముఖ్య పండుగలు. వాటిని టార్గెట్ చేసుకుని మేకర్స్ సినిమాల విడుదల ప్లాన్ చేసుకుంటారు. ఈ రెండు పండుగల తర్వాత ఓ మాదిరి చిత్రాలు విడుదలవుతాయి కానీ పెద్ద చిత్రాలను విడుదల చేయడానికి అంతగా ఆసక్తి చూపించరు. ఇకపోతే జనవరి ప్రారంభం, సంక్రాంతికి సినిమాలను భారీగా ప్లాన్ చేస్తారు. అందుకు భిన్నంగా ఇప్పుడు పరిస్థితి ఉంది. డిసెంబరులోనూ పెద్ద సినిమాలు క్యూ కడుతున్నాయి. ఈ ఏడాది డిసెంబర్‌లో క్రేజీ సినిమాలు రాబోతున్నాయి. ముఖ్యంగా డిసెంబరుపై చాలా సినిమాల గురి ఉంది.

డిసెంబరు 6న 'పుష్ప 2' విడుదలకు సిద్ధమైంది. 20న 'గేమ్ ఛేంజర్' విడుదల అనుకున్నారు. కానీ వాయిదా పడింది. ఆ చిత్రం సంక్రాంతి బరిలో ఉంది. అలా గేమ్ ఛేంజర్ వాయిదా పడిందో, ఆ డేట్ పై మిగిలిన నిర్మాతలు కన్నేశారు. నాగచైతన్య 'తండేల్'ని డిసెంబరు 20న విడుదల చేయాలన్నది ఓ ప్లాన్. అయితే దీనిపై అల్లు అరవింద్ ఇంకా సరైన నిర్ణయం తీసుకోలేదు. డిసెంబరు 20న నితిన్ 'రాబిన్ హుడ్' విడుదల చేసే ఆలోచనలో ఉంది చిత్రబృందం. ఇంద్రగంటి మోహనకృష్ణ, పియదర్శి కాంబినేషన్‌లో 'సారంగపాణి' అనే ఓ సినిమా రెడీ అవుతోంది. ఈ సినిమాను డిసెంబరు 20న విడుదల చేయాలని చూస్తున్నారు. సితార
ఎంటర్‌టైన్‌మెంట్స్ కూడా ఇదే డేట్‌ని ఫిక్స్ చేసింది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో 'మ్యాజిక్' అనే సినిమా రూపుదిద్దుకొంది. డిసెంబరు 21న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నామని చిత్రబృందం ప్రకటించేసింది. అంతే కాదు మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'ను డిసెంబరు 20 లేదా 21న విడుదల చేసే సన్నాహాల్లో ఉన్నారు. ఆగస్టు 15, వినాయక చవితి, దసరాకి చాల సినిమాలే విడుదలయ్యాయి. అయితే ఏదీ ఆశించిన రీతిలో వసూళ్లు తీసుకురాలేకపోయాయి. మళ్లీ దీపావళికి సినిమాలు వరుస కట్టాయి. డిసెంబర్‌లో క్రిస్మస్‌కు ముందు కూడా ఇలాంటి వాతావరణమే కనిపించబోతోంది. సోలోగా రావడం కంటే ఇలా పోటీ మధ్యలో వస్తేనే కిక్ ఉంటుందని నిర్మాతలు భావిస్తున్నట్లు పరిస్థితి కనిపిస్తోంది.

# డియర్ స్టూడెంట్స్'తో వస్తున్న నయనతార

లేడీ సూపర్‌స్టార్ నయనతార వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. 'టెస్ట్ , 'మన్నాన్‌గట్టి 1960' చిత్రాలు పూర్తి చేసిన ఆమె ప్రస్తుతం 'డియర్ స్టూడెంట్స్'తో సినిమాతో బిజీ కానుంది. ఇటీవల చిత్ర బృందం ఆమెను సెట్‌లోకి ఆహ్వానించారు. ఈ విషయాన్ని తెలుపుతూ నయన్ ఓ ఫొటో షేర్ చేశారు. కాలేజీ స్టూడెంట్స్ చుట్టూ తిరిగే ఈ వినోదాత్మక చిత్రాన్ని సందీప్ కుమార్, జార్జ్ ఫిలిప్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. నివిన్ పౌలీ కీలక పాత్ర పోషిస్తున్నారు. 'లవ్ యాక్షన్ డ్రామా' చిత్రం తర్వాత నివిన్, నయన జంటగా నటిస్తున్న చిత్రమిది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఇందులో నయన విద్యా రుద్రన్ అనే టీచర్‌గా కనిపించనున్నటు సమాచారం. ప్రస్తుతం నయన జాబితాలో 'అమ్మోరు 2', 'తని ఒరువన్ 2' చిత్రాలున్నాయి.గతేడాది జవాన్, ఇరైవన్, అన్నపూర్ణ చిత్రాలతో అలరించారు నయన్.



# కార్పొరేట్ శక్తులకు ప్రజల సొమ్ము దోచిపెడుతున్న మోడీ సర్కార్...సిపిఎం జిల్లా కార్యదర్శి సుధాకర్ రెడ్డి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



సంక్షేమ పథకాలను విస్మరిస్తూ కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతూ, పెట్టుబడిదారులకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఊడిగం చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్రెడ్డి విమర్శించారు. మిర్యాలగూడ మండల కమిటీ సమీక్ష సమావేశం శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని జప్తివీరప్పగూడెంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ స్విస్ బ్యాంకులో ఉన్న నల్లధనాన్ని బయటకు తెచ్చి జన్ ధన్ ఖాతాలో 15 లక్షలు వేస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. నల్లధనం రాకపోగా ప్రభుత్వ బ్యాంకులకు కుచ్చుటోపి పెట్టి దేశం నుండి అనేక మంది పెద్దలు పారిపోయారని చెప్పారు. ఒకవైపున ధరలు విపరీతంగా పెరుగుతున్న అరికట్టడంలో కేంద్రం ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ఒక్కొక్కటి విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఉండడానికి ఇల్లు లేక, చేతినిండా పనులు దొరకక అద్దె ఇళ్లల్లో ఉంటూ అనేక అవమానాలు పేద ప్రజలు భరిస్తున్నారన్నారు. ప్రతి పౌరుడికి తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట, ఉండడానికి ఇల్లు కల్పించాలని, భారత రాజ్యాంగ స్ఫూర్తిని పాలక ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నదని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించ కుండా యువతను, గిట్టుబాటు ధరలు కల్పించకుండా రైతులను మోసం చేస్తుందన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టి పాలన కొనసాగిస్తూ జమిలి ఎన్నికల పేరుతో రాష్ట్రాల హక్కులను కాలరాసేందుకు కుట్రలు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభంలో ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తున్న ప్రస్తుతం తన పద్ధతి మార్చుకోవాలన్నారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్, సీనియర్ నాయకులు పి.రామూర్తి, నాయకులు పిల్లుట్ల సైదులు, కందుకూరు రమేష్, ఉన్నం వెంకటేశ్వర్లు, కోట్ల శ్రీనివాస్ రెడ్డి, గోవిందరెడ్డి, కన్నెకంటి రామకృష్ణ, చౌగాని వెంకన్న, వేణుధర్ రెడ్డి, చానగని సైదమ్మ, బాబు, నాగేశ్వర్రావు, మంగ, నాగరాజు, నాగయ్యలు పాల్గొన్నారు.

# అంబేడ్కరైట్ నేతల యాదిలో సంస్మరణ..చలో ముప్కాల్

**అక్షిత ప్రతినిధి: ఆర్మూర్,**




ఆర్మూర్, మన నాయకుల్ని మనమే స్మరించుకోవాలి, మన చరిత్రను మనమే రాసుకోవాలంటు డా.అంబేడ్కర్ యువజన సంఘం నిజామాబాద్ జిల్లా కన్వీనర్ ఇత్వార్ పేట్ లింగన్న పిలుపునిచ్చారు. మనం యుగయుగాల నుంచి అణచివేయబడ్డ వాళ్ళం.అయితే ఇదంతా ఎవరు చేశారు? ఎందుకు చేశారు చేస్తున్నారు? దానిపై చర్చ. అణచివేత నుంచి విముక్తి కోసం మనది నిరంతర పోరాటం సాగుతూనే ఉంది. ఆ పోరాటానికి చరిత్రలో దిక్సూచిగా మన బహుజన గొప్ప మహనీయులున్నారు. వారి అడుగు జాడల్లో కొద్దోగొప్పో నడిచిన మన జిల్లా అంబేడ్కరైట్ దివంగత నాయకులైన కోట రాజదాస్, జె.నారాయణ లను మనమే నెమరువేద్దాం. భావితరాలకు వారి కృషిని అందించటానికి వర్ధంతి సభలు జర్పాలనేది కనీస కర్తవ్యమన్నారు. ఇప్పుడు కూడా జిల్లాలో మన సీనియర్ మాల మాదిగ నాయకులున్నారు. వీరి యోగదానాల్ని, అనుభవాల్ని భావి (విముక్తి) ఉద్యమానికి తోడ్పడేలా ప్రయత్నంలో ఉందమన్నారు. అందులో భాగమే జిల్లాలోని తొలితరం 2వతరం ఎస్సీ ఎస్టీల ఉద్యమ నేతల జ్ఞాపకార్థం ముప్కాల్ సభకు మధ్యాహ్నం 12:గంటలకు భారీ సంఖ్యలో హాజరౌవ్వలని లింగన్న విజ్ఞప్తి చేశారు. దీనికి హైదరాబాద్ నుంచి ప్రఖ్యాత అంబేడ్కరైట్ మేధావి డాక్టర్ బాలబోయిన సుదర్శన్, ముంబై నుంచి మూల్ నివాసి మాలజీ లతో పాటు జిల్లా నేతలు ప్రముఖులు హాజరై మాట్లాడతారని, తోడుగా సాంస్కృతిక పాటలుంటాయి అన్నారు. బహుజనులు పాల్గొనాలని కోరారు.

# మీడియా ముసుగులో మూగజీవాలు అక్రమ రవాణా

**డీసీఎం, కారు వాహనాలు సీజ్**

**అక్రమంగా రవాణాకు పాల్పడుతున్న ఐదుగురి పై కేసు నమోదు**

**అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా చర్యలు తప్పవు**

**ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్**

**నిఘా నీడలో ములుగు జిల్లా**


**సీసీ కెమెరాల ద్వారా ప్రతి రోజూ పర్యవేక్షణ చేస్తున్న జిల్లా ఎస్పీ శబరీష్ ఐపీఎస్.**

**ములుగు, అక్షిత బ్యూరో,**



మీడియా చాటున ఎలాంటి అనుమతులు లేకుండా మూగ జీవాలను అక్రమంగా తరలిస్తున్న ఐదు గురి పై కేసు నమోదు చేసి డీసీఎం, కారు సీజ్ చేయడం జరిగిందని ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ మీడియాకు వివరాలు వెల్లడించారు. గురువారం తెల్లవారుజామున వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఎస్కార్ట్ వాహనంగా కారు అతివేగంగా వస్తుండడం దాని వెనకాల డీసీఎం వాహనం అతివేగంగా ఒకదాని వెనుక ఒకటి రావడంతో వాహనాలను ఆపి తనిఖీ చేయగా అక్రమంగా మూగజీవాలను తరలిస్తున్న ఐదు గురు ఇందులో ప్రధాన వ్యక్తి 1. కన్నబోయిన శ్రీను తండ్రి కొమరయ్య వయస్సు 35 సంవత్సరాలు కులం యాదవ్ వృత్తి ప్రైమ్ 9 రిపోర్టర్ సెల్ షాప్ నిర్వహణ చేస్తూ గత కొంతకాలంగా ఎలాంటి అనుమతులు లేకుండా మూగ జీవాల అక్రమ రవాణాకు పాల్పడుతూన్నాడు. కాగావాహనాలలో రాత్రిపూట మూగ జీవాలను తరలిస్తున్న క్రమంలో తన కారును ఎస్కార్ట్ వాహనంగా ముందు వెళ్తూ వాహనాలు దాటిస్తూన్నారు. తెలియదని అపోహలో ఉన్నారని, సీసీ కెమెరాలు నిఘా నేత్రాల ద్వారా నిత్యం పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. జల్సాలకు, అక్రమ సంపాదనకు అలవాటు పడి యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# పంట రుణాలన్నింటిని నూరు శాతం ఇవ్వాలి






## గృహ,విద్య రుణాల యూనిట్ల లక్ష్యాలను 50% పూర్తి చేయాలి

## సూక్ష్మ తరహా యూనిట్ల గ్రౌండింగ్ కు ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

నల్గొండ జిల్లా పూర్తిగా వ్యవసాయం పైన ఆధారపడినందున బ్యాంకర్లు పంట రుణాల లక్ష్యాలను నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి కోరారు. ప్రత్యేకించి ఈ ఖరీఫ్ సీజన్ కు సంబంధించి పంట రుణాలన్నింటిని నవంబర్ 5 నాటికి నూటికి నూరు శాతం ఇవ్వాలని చెప్పారు. అలాగే వార్షిక పంట రుణాలలో సైతం 50 శాతం లక్ష్యాలను సాధించాలని చెప్పారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా బ్యాంకర్ల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రాధాన్యత రంగంలోకి వచ్చే గృహ నిర్మాణ, విద్యా రుణాల గ్రౌండింగ్ లక్ష్యాలను 50 % పూర్తి చేయాలని అన్నారు. అలాగే సూక్ష్మ తరహా రుణాలలో భాగంగా కనీస యూనిట్ల గ్రౌండింగ్ పూర్తి చేసేందుకు 3 ప్రత్యేక శిబిరాలను నిర్వహించాల్సిందిగా బ్యాంకర్లతో కోరారు. ఐకెపి, మెప్మా ద్వారా అమలు చేసే బ్యాంకు రుణాలకు సంబంధించి జాబితాను రూపొందించి సంబంధిత బ్యాంకులకు తక్షణమే పంపించడం ద్వారా లబ్ధిదారులకు బ్యాంకుల అనుసంధానంతో అమలు చేసే యూనిట్లలో సైతం 50% యూనిట్లు గ్రౌండ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ శాఖల ద్వారా బ్యాంకుల సహకారంతో అమలు చేసే యూనిట్లను జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ ఎస్సి, ఎస్టీ తదితర యూనిట్లను వచ్చే బ్యాంకర్ల సమావేశం నాటికి అన్ని యూనిట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇకపై నిర్వహించే బ్యాంకర్ల కమిటీ సమావేశానికి తప్పనిసరిగా ఆయా బ్యాంకుల నియంత్రణ అధికారులు మాత్రమే హాజరయ్యేలా చూడాలని ఆయన కోరారు. వ్యవసాయ పంట రుణాలతో పాటు, ఆర్థిక చేయూత యూనిట్లు, తదితర యూనిట్లు అమలు చేయడంలో బ్యాంకర్లు చొరవ చూపాలని ఆయన తెలిపారు. పంట రుణాల తోపాటు, బ్యాంకర్లు రుణాల రెన్యూవల్ పై దృష్టి సారించాలని అన్నారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డి ఎఫ్ ఓ రాజశేఖర్, ఎల్ డి ఎం శ్రామిక్, ఆర్బిఐ ఎజిఎం పృథ్వి,నాబార్డ్ డీడీఎం సత్యనారాయణ, ఏపీజీవీబీ ఏజీఎం విజయభాస్కర్, ఇతర బ్యాంకు నియంత్రణ అధికారులు, జిల్లా పరిశ్రమల శాఖ జెడి జి.కోటేశ్వర రావ్,వ్యవసాయ శాఖ జె.డి శ్రవణ్,ఇంచార్జ్ డిటీడీవో రాజ్ కుమార్,ఎస్ సి కార్పొరేషన్ ఈడి సమావేశానికి హాజరయ్యారు.

# నిరాకరిస్తే చర్యలు తప్పవు ..బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**




రైస్ మిల్లర్లు ధాన్యం కొనుగోలుకు సహకరించడం లేదనీ, నిరాకరిస్తున్నారని ఒక పత్రికలో వచ్చిన వార్తను స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఖండించారు. మిర్యాలగూడ మండలం అవంతిపురం మార్కెట్ యార్డ్ నందు నూతన ధాన్యం కొనుగోలు కేంద్రం జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ ఎక్కడ వరికోతలు ప్రారంభం కాలేదని, రైతులు ధాన్యం అమ్మేందుకు ట్రాక్టర్లలో ధాన్యంతో ఎదురు చూస్తున్నారని అసత్య ప్రచారం చేయడం వల్ల రైతుల్లో అపోహలు, అనుమానాలు పెరుగుతాయని అలా రాయొద్దని ఆయన కోరారు. ఇంకా 10 రోజులకు గాని ధాన్యం మిల్లులకు వచ్చే అవకాశం ఉందని ఆయన అన్నారు.ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఇబ్బందులు లేకుండా ఇప్పటికే అన్ని రకాల చర్యలు తీసుకున్నామని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఎవ్వరూ కూడా అసత్య ప్రచారాలు నమ్మవద్దని అసత్య ప్రచారాలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే నిబంధనలు ప్రకారం నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చి ప్రతీ రైతు మద్దతు ధర పొందవచ్చు అని అన్నారు. అలాగే సన్న ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తామన్నారు. కేవలం ప్రభుత్వ ఐకెపి కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి రైతుకు బోనస్ లభిస్తుందని ఆయన అన్నారు. రైస్ మిల్లులో ధాన్యం రైతులు అమ్మితే బోనస్ వర్తించదని ప్రతిఒక్క రైతుకు తెలియజేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ నా బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఇది ప్రజా ప్రభుత్వం, ఇది ప్రజల పాలనలో సమస్యలు పరిష్కరించాలి.ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**





దామరచర్ల మండలం ప్రజా సమస్యలపై ప్రజా పాలనలో భాగంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ దామరచర్ల గ్రామ పంచాయితీ కార్యాలయంలో అధికారులతో కలసి ఇప్పటివరకు ప్రజా పాలనలో సేకరించిన దరఖాస్తులపై శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.అన్ని విభాగాల అధికారులకు వచ్చిన ఫిర్యాదులు ఇప్పటివరకు పరిష్కరించిన సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మీరు ఎలా పనిచేసారు అనేది మాకు అవసరం లేదన్నారు.ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజా పాలనలో అధికారులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి ఫిర్యాదులను స్వీకరిస్తూ వాటిని పరిష్కరించాలి అని అన్నారు. అలాగే నేటి నుంచి వారంలో ఒకరోజు ఏదో ఒక గ్రామ పంచాయితీలో అకస్మిక తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ప్రజలకు అందుబాటులో లేని పంచాయతీ కార్యదర్శిలపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ప్రస్తుతం గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు లేనందున కార్యదర్శులే బాధ్యతగా వ్యవహరిస్తూ గ్రామ అభివృద్ధికి సహకరించాలి అని అన్నారు.అధికారులకు ఎటువంటి సమస్యలు ఉన్నా తెలియజేయాలని ఉన్నత అధికారులకు తెలియజేసి పరిష్కరిస్తామని అన్నారు.అనంతరం ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు సేకరించి ఆయా సంబంధిత అధికారులకు అందజేశారు.అనంతరం డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ తో కలసి ప్రజలతో, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి వారి నుంచి ఫిర్యాదులు సేకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు, రైతులు తమ సమస్యలు పరిష్కరించుకునేందుకు , జిల్లా కేంద్రానికి లేక నియోజకవర్గానికి రావడానికి ఇబ్బందులు పడకుండా మేమే ప్రజల్లోకి రావాలనే ఉద్దేశంతో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం ప్రతీ వారం ఆయా మండలాల అధికారుల సమక్షంలో కొనసాగుతుందని అన్నారు. అలాగే దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాలలో గల అటవీ భూములలో వ్యవసాయం చేసుకునే రైతులకు కూడా త్వరలోనే పట్టాలు ఇప్పించేందుకు కూడా కృషి చేస్తున్నామని అన్నారు.అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అందరం కలిసి కట్టుగా పనిచేస్తేనే గ్రామాల అభివృద్ధి సాకారం అవుతుందని అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# కొమ్మూరి సహకారంతోనే బ్రిడ్జి నిర్మాణ పనులు

## హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు



**చేర్యాల అక్టోబర్ 18 అక్షిత ప్రతినిధి:**

కడవేరుగు బ్రిడ్జి నిర్మాణ పనులు కొమ్మూరి సహకారంతోనే జరుగుతుందని, కాంగ్రెస్ మండల నాయకులు సూచించారు. శుక్రవారం కడవేరుగు లో లెవెల్ వంతెన నిర్మాణం వద్ద కాంగ్రెస్ శ్రేణులు సందర్శించి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. చేర్యాల మండలంలోని కడవేరుగు ప్రాంతంలోని ఐదు గ్రామాల చిరకాల స్వప్నం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి పట్టుదలతో మంత్రి కొండ సురేఖ అండతో బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి భూమి పూజలకే పరిమితమై కమిషన్ల కక్కుర్తి తో కాలయాపన చేసి బ్రిడ్జి నిర్మాణం చేపట్టలేక పోయిందని విమర్శించారు. అనంతరం బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేసిన డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ లకు కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థాన డైరెక్టర్ తాళ్లపల్లి రమేష్, మండల నాయకులు ఆరుట్ల వినిత్, దొంగల లింగారెడ్డి, జింకల మోహన్, కడవె రుగు గ్రామ శాఖ అధ్యక్షుడు బాల చంద్రం, పోతిరెడ్డి పల్లి గ్రామ అధ్యక్షుడు వెంకట స్వామి, రాజపేట గ్రామ అధ్యక్షుడు డేవిడ్, నాగపూరి గ్రామ అధ్యక్షుడు బాబు, శభాష్ గూడెం అధ్యక్షుడు జానీ, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

రాయపర్తి అక్షిత ప్రతినిధి

మండలంలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన ఎదునూరి బన్ని ఎర్ర చింటు గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించగా శుక్రవారం రోజు స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి వారి కుంటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
15 15th Anniversary 15
తెలంగాణ దిక్సూచి
శనివారం, 19 అక్టోబర్ 2024 పేజీలు : 8



## విద్యతోనే సమాజంలో గుర్తింపు



వార్త 8లో

# మద్దతు కంటే ధాన్యాన్ని తక్కువకు అమ్ముకోవద్దు

- రైతులు ఇబ్బంది పడొద్దు ..
- 7.5లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం
- కలెక్టర్ నారాయణ రెడ్డి

రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే తమ ధ్యేయమని ఎలాంటి ఇబ్బంది లేకుండా రైతులు పండించిన 7.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఐకెపి కేంద్రాల ద్వారా కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని నల్గొండ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం అయన మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో మిర్యాలగూడ, ఆలగడప ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి తో కలిసి ప్రారంభించారు.



వార్త 2లో



## సెన్సార్ రిమోట్‌తో రైతులను మోసం చేస్తున్న పత్తి వ్యాపారులు

వార్త 8లో



## నగేష్ ట్రేడర్స్ ప్రారంభించిన రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు

వార్త 8లో

## కేటీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్.

సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :

ముఖ్య నేతలతో కలిసి తిలకిస్తున్న మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో బిఆర్ యస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బిఆర్ యస్ ప్రభుత్వ హయాంలో మూసి నది ప్రక్షాళన కోసం తీసుకున్న చర్యల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను సూర్యపేట జిల్లాకేంద్రంలోని నియోజికవర్గం ముఖ్య నేతల సమావేశంలో వారితో కలిసి అక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక స్క్రీన్ ద్వారా తిల కిస్తున్న మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి. మరియునియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు




## 51 సన్న రకం, 23 దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు

- ఇతర రాష్ట్రాల ధాన్యం రాకుండా 2 చెక్ పోస్టులు
- సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

వార్త 2లో





## వర్ధన్నపేట ఏసీపీ కార్యాలయమును తనిఖీ చేసిన సిపి

వార్త 8లో

# మద్దతు కంటే ధాన్యాన్ని తక్కువకు అమ్ముకోవద్దు

## రైతులు ఇబ్బంది పడొద్దు

## 7.5లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

## కలెక్టర్ నారాయణ రెడ్డి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే తమ ధ్యేయమని ఎలాంటి ఇబ్బంది లేకుండా రైతులు పండించిన 7.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఐకెపి కేంద్రాల ద్వారా కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని నల్గొండ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం అయన మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో మిర్యాలగూడ, ఆలగడప ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధికంగా నల్గొండ జిల్లాలో దాన్యం సేకరణ జరుగుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం జిల్లా వ్యాప్తంగా 375కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకొని ఇప్పటివరకు 185 కేంద్రాలను ప్రారంభించామని, ఒకటి, రెండు రోజుల్లో తక్కినవి ప్రారంభిస్తామని తెలిపారు. గత సంవత్సరం వానకాలం ధాన్యం కొనుగోలుకు అక్టోబర్ 18న మొదటి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించగా ఈ సంవత్సరం అక్టోబర్ 5నే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, ప్రత్యేకించి మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ లో 74 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, రైతులు ఎలాంటి ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో సాధ్యమైనంతవరకు ప్రతి గ్రామానికి ఒక కొనుగోలు కేంద్రం చొప్పున ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ధాన్యం పండించిన రైతులు ఎట్టి పరిస్థితులలో తక్కువ ధరకు ధాన్యాన్ని ఆమ్మాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర గ్రేడ్ -ఏ కు క్వింటాలుకు రూ.2,320లు, సాధారణ రకానికి రూ.2,300లు పొందవచ్చని, అంతేగాక సన్నధాన్యానికి అదనంగా 500 రూపాయల బోనస్ పొందవచ్చని ఆయన పునరుద్ఘాటించారు. రైతులు ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుకూలంగా తీసుకురావాలని కోరారు. తేమ 17% కన్నా తక్కువగా ఉండాలని, మట్టి పెల్లలు, రాళ్లు ఒక శాతం దాటవద్దని, తాలు 3 శాతం దాటకూడదని, రంగు మారిన, మొలకెత్తిన 5 శాతం దాటకూడదని తెలిపారు ఒకవేళ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల కన్నా మిల్లర్లు ఎక్కువ ధరకు దాన్యం కొంటె అక్కడ అమ్ముకున్నా ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బంది లేదని, అయితే ధాన్యం విషయంలో రైతులకు ఏవైనా ఇబ్బందులు ఏర్పడిన, లేదా సందేహాలను తలెత్తిన ప్రభుత్వ అధికారులను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. దీని కోసం ప్రత్యేకంగా నల్గొండలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని 9963407064 నెంబర్ కు ఫోన్ చేసి సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తామని ఆయన వెల్లడించారు. ప్రత్యేకించి మిర్యాలగూడ ప్రాంతంలో కొనుగోలు కేంద్రాలకు ఇంకా ధాన్యం రాలేదని, దీపావళికి ధాన్యం వస్తుందని, అయిన తాము ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముందే ప్రారంభించి ధాన్యం కొనేందుకు సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ వెల్లడించారు. సన్నధాన్యానికి, దొడ్డుధాన్యానికి వేర్వేరుగా కేంద్రాలు ఏర్పాటు చేశామని కలెక్టర్ స్పష్టం చేశారు. చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రైతులు, మిల్లర్లు, ప్రభుత్వం సమన్వయంతో ముందుకు వెళుతున్నదని ,రైతులు ఈ విషయాన్ని గమనించాలని, తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసినట్లు వస్తున్న వార్తలు నమ్మవద్దని ఆయన స్పష్టం చేశారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం పండించిన రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదన్న ఉద్దేశంతో ఐకెపి, వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయించిందని, ప్రభుత్వం, మిల్లర్లు, అధికారులు సమన్వయంతో ధాన్యం సేకరణను పర్యవేక్షిస్తున్నారని, తేమశాతం 17 కి మించకుండా రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర వస్తుందని, తాను ప్రతిరోజు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తున్నానని, ఎలాగైనా రైతులకు మేలు జరగాలన్నదే తమ ఉద్దేశ్యమని, ఎక్కడైనా రైతులకు సమస్యలు వస్తే పరిష్కరించేందుకు మిర్యాలగూడ ఏరియాలో నాలుగు ప్రధాన రహదారులుంటే నలుగురు వ్యవసాయ అధికారులను ఏర్పాటు చేసి రైతులకు ఎక్కడైనా సమస్యలు వస్తే పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్, జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ హరీష్ , డిసిఓ పత్యానాయక్, తహసీల్దార్ ఎన్.హరిబాబు, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి.దేవ్ సింగ్, ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ, ఎంఎఓ సైదానాయక్, రైస్ మిల్లర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బి.వెంకటరమణ చౌదరి, మాజీ సర్పంచ్ జి.నరేందర్, పిఎసిఎస్ చైర్మన్ వి.రామకృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ అసిస్టెంట్ సెక్రటరీ బి.మధుబాబు, సంఘాల సిఇఓలున్నారు.



# 51 సన్న రకం, 23 దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు

## ఇతర రాష్ట్రాల ధాన్యం రాకుండా

## 2 చెక్ పోస్టులు

## సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

రైతులు పండించిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ అన్నారు. శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకరులకు సమావేశంలో సబ్ కలెక్టర్ అమిత్ మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలో ధాన్యం కొనుగోలు చేసేందుకు 74 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. 34 పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాలు కాగా 41 ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. తొలిసారిగా సన్న రకం దాన్యం కొనుగోలు చేసేందుకు 51 కేంద్రాలను, సాధారణ రకం (దొడ్డు రకం) ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రత్యేకంగా 23 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం మద్దతు ధర కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు తొందరపడి తమ ధాన్యాన్ని విక్రయించరాదని, ధాన్యానికి మంచి ధర తోనే విక్రయించాలన్నారు.( గ్రేడ్ ఏ రకం) సన్నధాన్యానికి కింటాలుకు 2,320 రూపాయలతో పాటు ప్రోత్సాహకంగా క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు ధాన్యాన్ని అమ్మకానికి తెచ్చే సమయంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. రైతులు తమ ధాన్యాన్ని మంచి ధర లభించిన చోట విక్రయించుకోవచ్చని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన కేంద్రం నుండి 24 గంటల్లోగా ధాన్యాన్ని లారీలలో కేటాయించిన రైస్ మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పిఎసిఎస్ ఐకెపి కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్మిన అనంతరం రైతులు పట్టాదారు పాసు పుస్తకాలు, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్




తదితర ధ్రువీకరణ పత్రాలను కేంద్రాలలో సమర్పించి త్వరితగతిన డబ్బును పొందాలన్నారు. మిర్యాలగూడ సబ్ డివిజన్ లో ప్రస్తుతం ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు దాన్యం రావడం లేదన్నారు. ఇతర రాష్ట్రాల, ఇతర జిల్లాల ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు, రైస్ మిల్లులకు రాకుండా వాడపల్లి నాగార్జునసాగర్ విజయపురి నార్త్ వద్ద చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని సబ్ కలెక్టర్ తెలిపారు. సమావేశంలో కార్యాలయ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ ఉన్నారు.

# పాఠశాలకి జయ్ అల్లుకాస్ సంస్థ కంప్యూటర్, ఫర్నిచర్ వితరణ

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..




శేరిలింగంపల్లి డివిజన్ లోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జయ్ అల్లుకాస్ సంస్థ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. జయ్ అల్లుకాస్ జెడ్.పి.హెచ్ పాఠశాలకు అక్షరాల రూ. 2,52,500/- రూపాయల నిధులతో కంప్యూటర్లు, ఫర్నిచర్ తదితర సదుపాయాలను సమకూర్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుని ఉపాధ్యాయులు సమక్షంలో జయ్ అల్లుకాస్ చందానగర్ బ్రాంచ్ మేనేజర్ రతీష్, అకౌంట్ మేనేజర్ ప్రశాంత్ లను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ..పేద విద్యార్థులు చదువుకు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో విద్యార్థులను ప్రోత్సహిస్తూ జయ్ అల్లుకాస్ వారు మంచి ఆలోచన తో ముందు రావడం చాలా సంతోషకరమైన విషయమని వారిని అభినందించారు. విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ రత్నప్రభ, ఉపాధ్యాయులు భాస్కర్ యాదవ్, బల్వంత్ రెడ్డి, వీరేశం, లక్ష్మి, ఉదయ కుమారి, కరుణ, ధనలక్ష్మి, రవీందర్, శ్రీనివాస్ మరియు సందయ్య నగర్ ప్రెసిడెంట్ బస్వరాజ్, నెహ్రూనగర్ బస్తీ ప్రెసిడెంట్ గఫర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత - కేసు నమోదు చేసిన పోలీసులు



రామన్నపేట అక్షిత ప్రతినిధి

ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ పి మల్లయ్య తెలిపారు. మండలంలోని తుర్కపల్లి గ్రామ శివారులో ఉన్న మూసి వాగు నుండి అక్రమంగా, దొంగ తనంగా మరియు ఎటువంటి అనుమతులు లేకుండా గురువారం రాత్రి ఇసుక రవాణా తరిలిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు అధికారుల ఆదేశానుసారం రామన్నపేట పోలీసు సిబ్బంది కక్కిరేణి గ్రామ శివారులో ఉన్న బ్రిడ్జ్ దగ్గర ఉండగా అదే సమయం లో ఎదురుగా ఇసుక లోడుతో ఉన్న 4 ట్రాక్టర్లు వస్తు ఉండగా అట్టి ట్రాక్టర్ డ్రైవరులు పోలీసువారిని చూసి పారిపోవడానికి ప్రయత్నిచగా పోలీసువారి వారిని పట్టుబడి చేసి పోలీసు స్టేషన్ కు తీసుకొని వచ్చి సదరు ట్రాక్టర్ డ్రైవరు/ ఓనర్ లపై చట్టప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పి.మల్లయ్య తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

పెన్ పహాడ్ అక్షిత న్యూస్



ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం పెన్ పహాడ్ మండలం అనాజీపురం లో ఐకేపీ ఆధ్వర్యంలో రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సన్నరకం, దొడ్డు రకం వడ్లు కొనుగోలు చేయుటకు విడివిడిగా కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. దొడ్డు రకం వడ్లకి రూ. 2320, సన్నరకం వడ్లకు అదనంగా 500 భోనస్ కలిపి రూ. 2820 ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. రైతులు తాలు లేకుండా, తేమ శాతం 17 ఉండేలాగా చూసుకొని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొని రావాలని సూచించారు. అనాజీపురం లో సన్నరకం కొనుగోలు కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని కోరగా తహసీల్దార్ ఎంపిడిఓ, ఎ ఓ, ఎ పి యం సమావేశం అయి సన్న రకం వడ్లు కొనుగోలు కేంద్రానికి ఎక్కువ గా వచ్చే విధంగా ఉంటే సన్న రకం ధాన్యం కొనుగోలు కేంద్రానికి ప్రతిపాదనలు పంపించాలని సూచించారు.

# రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### కొనుగోలు కేంద్రాల్లో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు

### వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

రాయపర్తి అక్షిత ప్రతినిధి

రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కాట్రపల్లి, రాయపర్తి గ్రామాలలో శుక్రవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కలెక్టర్ సత్య శారదా దేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతును రాజు చేయాలన్న సంకల్పంతో రాష్ట్రంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పాటుపడుతుందని, రైతు పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇవ్వడంతో పాటు సన్నధాన్యానికి క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ప్రకటించి రైతు పక్షపాతిగా సీఎం రేవంత్ రెడ్డి రైతులకు అండగా నిలిచారని, నాణ్యత లోపం పేరుతో రైతులను మోసం చేస్తే ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని, ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి నేరుగా తీసుకురావాలని అన్నారు. రైతు పండించిన ఏ గ్రేడ్ ధాన్యానికి 2320 రూపాయలు కామన్ గ్రేడ్ ధాన్యానికి 2300 రూపాయలు ప్రభుత్వం మద్దతు ధర అందిస్తుందని, తేమశాతం 17 వరకు ఉండాలని, కల్లాల వద్ద ధాన్యాన్ని ఆరబెట్టి తూర్పార బట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు. కాంటా పూర్తయిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు ప్రభుత్వం అన్నిచర్యలుర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్డిఓ కౌసల్య దేవి, డిఎంఓ సురేఖ, డిఎంసివిల్ సప్లై ఆఫీసర్ సంధ్యారాణి, డిపిఎం భవాని, ఎంపీడీవో కిషన్, ఎమ్మార్వో శ్రీనివాస్, ఎపిఎం కిరణ్ కుమార్, పీఏసీఎస్ చైర్మన్ కుందూరు రాంచందర్ రెడ్డి, డైరెక్టర్ కుంట రమేష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్, సీసీలు యాదగిరి, పావని, దేవేంద్ర, అనిత, ఎఫ్పిసి అకౌంటెంట్ రాము అధికారులు, రైతులు, హమాలీలు, కమిటీ సభ్యులు, వివోఏలు, వివో అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# పిడుగు పడి పాడిగేదే నాలుగు మేకలు మృతి



మాడుగులపల్లి అక్షిత ప్రతినిధి :

మండలంలోని గురప్ప గూడెం గ్రామానికి చెందిన, పాడి రైతు పందిరి రామలింగయ్య,గేదెలను తన సొంత భూమిలో మేత మేపుతుండగా, శుక్రవారం మూడు గంటల సమయం లో, ఈదురు గాళులు, వర్షం తో, పిడుగు పడి, ఒక పాడి గేదె మరణించినట్లు, సుమారు 60, 000. అరవై వేల విలువ చేసే గేదె మరణించడం తో, కుటుంబ సభ్యులుప్రభుత్వం ఆదుకోవా లని, కన్నీటి పర్యాంత మయ్యారు. మరియు అభంగా పురం, గ్రామానికి చెందిన, బోయ మల్లయ్య కు చెందిన నాలుగు మేకలు పిడుగు పడి మరణించినట్లు, సుమారు 50,000 నష్టం జరిగినట్టు మేకల కాపరి తెలిపారు.



# బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల నియామకం

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కాసాని నర్సింలు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి గా శంకరోళ్ల సురేష్ ముదిరాజ్ లను జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య నియమించి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కాసాని నర్సింలు ముదిరాజ్ మాట్లాడుతూ బీసీ లకు 52 శాతం రిజర్వేషన్ కల్పించి, చట్ట సభల్లో తగిన ప్రాధాన్యత ఇచ్చేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే కృషి చేయాలన్నారు. బీసీలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి సురేష్ ముదిరాజ్ మాట్లాడుతూ మా పై నమ్మకం ఉంచి మాకు ఈ బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షులు, రాజ్య సభ సభ్యులు ఆర్. కృష్ణయ్య కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీసీ ల అభివృద్ధికి మా వంతు కృషి చేసి, బీసీలకు అన్ని రంగాల్లో తగిన ప్రాధాన్యత కలిగేలా కృషి చేస్తామన్నారు.



# మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు-2024 కు ఎంపికైన - డాక్టర్ కోడి శ్రీనివాసులు

నాంపల్లి, అక్షిత న్యూస్:

గాంధీజీ ఫౌండేషన్ గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులకు తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు 2024 కు ఎంపికయ్యారు. ఆయన ఈ అవార్డును ఈ నెల 22వ తేదీ



మంగళవారం రోజున హైదరాబాదులోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియం నందు అందుకోనున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు బండా ప్రకాష్, దయానందులు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, రిటైర్డ్ జడ్జ్ చంద్రకుమార్, గోపిశెట్టి నిరంజన్, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ అధ్యక్షులు రాజనారాయణ్ లు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ తాను గాంధీజీ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలకు గాను ఈ అవార్డుకి ఎంపికయానని ఆయన తెలిపారు.

# దేశానికి నిజమైన స్వాతంత్ర్యం పేదరిక నిర్మూలన : బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..



ప్రపంచ పేదరిక నిర్మూలన దినోత్సవ సందర్భంగా ప్రభుత్వాలకు విన్నపం ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా భారతదేశం లో జనాభాలోసగం కంటే కూడా అత్యధిక పేదరికం కలిగిన దేశం మన భారతదేశం. పేదరికం పోవాలంటే ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలి. పేదరికం పోవాలంటే నాణ్యమైన ఉచిత విద్య అందించాలి. ఉచిత నాణ్యమైన వైద్యం అందించాలి. చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. సమాజంలో అసమానతలు పోవాలి. పేదరికం పోవాలంటే పేదలకు వెనుకబడిన వర్గాలకు వ్యాపార రంగంలో పెట్టుబడులు అందించాలి. ప్రభుత్వాలు పేదరికం పోవాలంటే పేదలు ధనికుల మధ్య తేడాలు పోవాలి. అందరికీ గౌరవం దక్కాలి. ప్రభుత్వాలు పేదల పట్ల చిత్తశుద్ధితో అనేక పథకాలు ఆవిష్కరించి పేదల అభివృద్ధికి దోహదపడాలని అన్నారు.

# వీధి దీపాలు వెలిగించరు.. చీకట్లో అవస్థలు

వరంగల్, అక్షిత బ్యూరో:

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పైడిపల్లి నుండి ఆరేపల్లి వెళ్ళు దారిలో వీధి దీపాలు వెలుగక పోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు.వివిధ ప్రాంతాలను కలిపి తీరాలకు చేర్చే బై పాస్ రోడ్డు అయినందున వంకరలు ఎక్కువగా ఉండడం చేత ఎదురుగా ఎవరు వస్తున్నారు తెలియని పరిస్థితి నెలకొని ఉందని ప్రజలు ఆపోతున్నారు. అలాగే పైడిపల్లి యాదవ ఇండ్లు దాటిన అనంతరం గుట్ట దాటిన తరువాత వెళ్ళు దారిలో విద్యుత్ వైర్లు కిందికి ఏలాడబడి రోడ్డు కొసవైపు వెళితే అంటుకునే ప్రమాదం కూడా ఉన్నదని ఈ విషయాన్ని స్థానిక కార్పొరేటర్ దృష్టికి తీసుకువెళ్లగా త్వరలో పరిష్కారం చేస్తామని తెలిపినట్లు స్థానికులు తెలిపారు. ఇదే విషయమై గ్రేటర్ మేయర్ విద్యుత్ అధికారులు వీధి దీపాలు సరిచేసి కిందికి వాలుతున్న వైర్లను సరిచేయాలని లేకపోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



# మాజీ డిప్యూటీ మేయర్ ఎంబాడి రవీందర్ అనారోగ్యంతో మృతి

వరంగల్, అక్షిత బ్యూరో:

వరంగల్ నగరపాలక సంస్థ మాజీ డిప్యూటీ మేయర్ ఎంబాడి రవీందర్(65) మృతిచెందారు. గత కొంత కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందాడని కుటుంబ సభ్యులు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీలో చురుకైన నాయకుడిగా ఎదిగాడు రెండుసార్లు కార్పొరేటర్ గా శివనగర్ నుండి గెలుపొంది ప్రజా నాయకుడిగా పేరు సంపాదించుకున్నాడు. రవీందర్ మృతి పట్ల ప్రజాప్రతినిధులు అండర్ రైల్వే గేట్ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. పెరిక వాడ, శివనగర్ లో విచార ఛాయలు అలుముకున్నాయి. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెరిక వాడలోని ఆయన స్వగృహానికి చేరుకుని నివాళులు అర్పించారు.



# మానవత్వం చాటుకున్న డాక్టర్ సునీల్ కుమార్

సూర్యాపేట అక్షిత బ్యూరో

గతంలో కూడా పేదల డాక్టర్ గా, ఆపదలో కూడా నేనున్నానంటూ ముందుకొచ్చే మంచి మనసున్న వ్యక్తి డాక్టర్ సునీల్ కుమార్ ఆపదలో పేద బ్రాహ్మణరాలు వార్తను సోషల్ మీడియా చూసిన సూర్యాపేట జిల్లా కేంద్రం లోని జ్యోతి సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ డాక్టర్ సునీల్ కుమార్ స్పందించి 10వేల రూపాయలను ఆమె



కుమారుడు వంశీ కృష్ణమాచార్యులకు శుక్రవారం జిల్లా కేంద్రంలో అందించారు. దేవునికి సేవ చేసే పేద బ్రాహ్మణునికి మానవ సేవ చేసే నారాయణుడు డాక్టర్ సునీల్ కుమార్ ఆర్థిక సహాయం చేయడం ఎంతో ఆనందంగా ఉందని బంధువులు డాక్టర్ సునీల్ కుమార్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో నరేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 200 మందితో అంబేద్కర్ సెంటర్ కూడలిలో మానవహారం

## మానవ అక్రమ రవాణాను నిర్మూలించాలి వాక్ ఫర్ ఫ్రీడమ్ పోస్టర్ ఆవిష్కరణ




**అక్షిత న్యూస్ నెక్కొండ**

శ్రీ ధరణి స్వచ్ఛంద సేవ సంస్థ, హన్మకొండ వారి ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా నిర్మూలన పైన అవాగాహన నిమ్మిత్తం పోస్టర్ ను నెక్కొండ మండల కేంద్రంలో ని పోలీస్ స్టేషన్ లో ఎస్. ఐ. మహేందర్ చేతులమీదుగా వాక్ ఫర్ ఫ్రీడమ్ పోస్టర్ ఆవిష్కరిచడం జరిగింది. ఈ సందర్బంగా సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ఈదునూరి రమేష్ మాట్లాడుతూ ఇప్పుడునున్న సమాజంలో అనేక ప్రాంతాలలో మానవ అక్రమ రవాణా ఘటణలు ఎక్కువయ్యాయి. సమాజంలో ఏర్పడకుండా నేరగాళ్లు రోజురోజుకి పెరిగిపోతున్నారు. ఇలాంటి పరిస్థితులు మళ్ళీ పునరావృత్తం కాకుండా ఉండటానికి మరియు విద్యార్థులల్లో,ప్రజలల్లో సరైన అవగాహన నిమ్మితం నేడు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టాము. నెక్కొండ మండల కేంద్రంలో అక్టోబర్ 19వ తేదీ 2024న మానవక్రమ రవాణా పై 200 మంది యువత, విద్యార్థిని విద్యార్థులతో అవగాహన ర్యాలీ మరియు మనవహారం నిర్వహించాలని వాక్ ఫర్ ఫ్రీడమ్ మరియు శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించబోతున్నాము. పోలీసు విద్యా వైద్య మరియు ప్రభుత్వ ప్రభుత్వవేతర సంస్థల సౌజన్యముతో అక్టోబర్ 19 ఉదయం 10 గంటలకు విద్యార్థి విద్యార్థులతో ర్యాలీని నెక్కొండ పుర విధుల్లో నిర్వహించి అనంతరం 200 మందితో అంబేద్కర్ సెంటర్ కూడలిలో మానవహారం నిర్వహించాలని ముందస్తు సమాచారం పోలీస్ శాఖ వారికి ఈ సందర్బంగా తెలియజేయండం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మోహన్,యాకమ్మ, సాయిరెడ్డిపల్లి మాజీ ఎం. పి. టి. సి. బండారుపల్లి శ్రీనివాస్, వెంకన్న, పోలీస్ శాఖ నుండి గౌతమ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# కే.టీ.ఆర్ ని కలిసిన బీ.ఆర్.ఎస్ యువ నాయకుడు మారబోయిన రవి యాదవ్.



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి :**

శేరిలింగంపల్లి నియోజకవర్గం లో బి ఆర్ ఎస్ యువ నాయకుడుమారబోయిన రవియాదవ్ శుక్ర వారం కేటీఆర్ ను కలసి విజయ దశమి శుభాకాంక్షలు తెలిపి వారితో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిస్థితుల గురించి ముచ్చటించడం జరిగింది రాబోయే ఎన్నికలలో బయటి వారికి సీట్లు ఇవ్వకూడదని వాళ్లని ప్రోత్సహిస్తే అరికెపూడి గాంధీ లాగా పార్టీల మారుతారు అధికారం ఉన్నపుడు వాడుకుని అధికారం లేనపుడు మన వెనుక ఉండి వెన్నుపోటు పొడుస్తారు మన టిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడైనా ముందు చూపుతో జాగ్రత్తలుతీసుకోవాలని సూచించారు. తెలంగాణలో బి ఆర్ ఎస్ పార్టీ కి ప్రజల నుండి ఆధరణ పెరుగుతుంది అని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పైన పోరాడే ఒక లీడర్ ని మనందరికీ తోడుగా ఉండే నాయకుడిని మనమే ఎంచుకొని వారిని ముందుకు నడిపిద్దామని కేటీఆర్ కు చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ యాదవ్, సాయి నందన్ ముదిరాజ్, మల్లేష్ గౌడ్, చారి, రాజు, నరసింహ, జమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ నగర్ కూరగాయల మార్కెట్‌కి వచ్చే ప్రతి రైతుకు అండగా ఉంటాము

## వినియోగదారులకు న్యాయం చేస్తాము

## దళారీ వ్యవస్థను అరికడతాము- చిలుక మధుసూదన్ రెడ్డి

## గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్



**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**

శుక్రవారం ఉదయం ఎన్టీఆర్ నగర్ కూరగాయల మార్కెట్ ని సందర్శించిన పాలకవర్గం. మార్కెట్ మొత్తం తిరిగి రైతులు,వర్తకులు, హోల్ సేల్ వ్యాపారులు,వినియోగదారులను కలిసి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు,వ్యాపారులు,హమలిలు,మార్కెట్ ఉద్యోగులు కలిసి పాలకవర్గాన్ని సన్మానించడం జరిగింది. అదేవిధంగా మార్కెట్ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం అధ్యక్షులు చిలుక నరసింహారెడ్డి యూనియన్ బిల్డింగ్ లో సమావేశం ఏర్పాటు చేసి పాలకవర్గాన్ని ప్రత్యేకంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు మాకు ముఖ్య ఉద్దేశమని,వారికి గిట్టుబాటు ధర ఇచ్చేలా చూస్తామని,వారికి సౌకర్యాలు కల్పిస్తామని, వినియోగదారులకు ధరలు అందుబాటులో ఉండేలా చూస్తామని అన్నారు. మార్కెట్ ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుకోవాలని, దళారీ వ్యవస్థను అరికట్టేలా చూడాలని,వచ్చిన రైతులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఎన్టీఆర్ నగర్ కూరగాయల మార్కెట్ సమస్యల పరిష్కారానికి రైతులు,వర్తకులు, వినియోగదారులు..అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ వైస్ చైర్మన్ బాస్కర చారి,మార్కెట్ డైరక్టర్లు జైపాల్ రెడ్డి,బండి మధుసూదన్ రావు,మచ్చేందర్ రెడ్డి,రఘుపతి రెడ్డి,నర సింహ,గణేష్ నాయక్,నరసింహ, నవరాజ్, గోవర్ధన్ రెడ్డి,అంజయ్య,వెంకట్ గుప్త,మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, ఎన్టీఆర్ నగర్ మార్కెట్ కార్యదర్శి ఎండీ వహీద్,ఇతర అధికారులు పాల్గొన్నారు.



# అంబుజా సిమెంట్ పరిశ్రమ నిర్మించొద్దని కాలుష్య నియంత్రణ మండలికి విన్నవించిన అఖిల పక్షాలు

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

కాలుష్యకారకమైన సిమెంట్ పరిశ్రమ రామన్నపేట ప్రాంతంలో పెట్టి పరిసర గ్రామాల ప్రజల ప్రాణాలకు ముప్పు తేవొద్దని పర్యావరణ పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ జలల పెంటయ్య, టిఆర్ఎస్ మండల కార్యదర్శి పోచబోయిన మల్లేశం ,టిడిపి మండల నాయకులు ఫజల్ బేగ్ ,బిఎస్పి నియోజకవర్గ అధ్యక్షుడు గూనిరాజు డిమాండ్ చేశారు. అఖిలపక్షాల ఆధ్వర్యంలో కాలుష్య నియంత్రణ మండలి నల్లగొండ కార్యాలయంలో ఇంజనీర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దుమ్ము ధూళితో విసరసానియాలతో వాయు, శబ్ద ,ధ్వని కాలుష్యం చేసే అంబుజా సిమెంట్ పరిశ్రమను నెలకొల్పకుండా ప్రజల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు. పరిశ్రమ యాజమాన్యం కాలుష్యం నియంత్రణ మండలికి తప్పుడు సమాచారం అందించి నోటీసులో పొందుపరచడం జరిగిందని దీనిపై సమగ్ర విచారణ జరపాలని ప్రజల గోడును పరిగణలోకి తీసుకోవాలని అన్నారు. కూనూరు ముత్తయ్య, కందుల హనుమంతు తదితరులు పాల్గొన్నారు



# అరెస్టులు లేని అట్రాసిటీలు ఎందుకు..?

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాగల్ల ఉపేందర్ మాదిగ...!!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

అరెస్టులు లేని అట్రాసిటీలు ఎందుకని..? కేసుల గ్రావిటీల పేరుతో అరెస్టులే లేకుండా, రాజకీయ ప్రాబల్యము మధ్యవర్తుల ప్రమేయంతో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను నిర్వీర్యం చేస్తున్నారని, రాజ్యాంగబద్ధమైన చట్టాన్ని సైతం అవహేళన చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాగల్ల ఉపేందర్ మాదిగ అన్నారు.ఈ రోజు జనగామ జిల్లా విజిట్ కు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సభ్యులు విచ్చేయగా, వారితో స్థానిక కలెక్టరేట్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లోఎస్సీ ఎస్టీ అట్రాసిటీలు మరియు భూ సమస్యల మీద జిల్లా అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సమావేశపు చర్చలో పాల్గొని ఎస్సీ ఎస్టీ కేసుల విచారణ, పరిష్కారంలో జరుగుతున్న అలసత్వము, నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ పలు కేసుల వివరాలు, అన్యాక్రాంతమవుతున్న భూముల అంశాలు, పలు సమస్యలను ప్రస్తావించడం జరిగింది. చట్టాన్ని పకడ్బందీగా అమలు పరచాల్సిన పోలీస్ యంత్రాంగం, అధికారులే కేసుల పట్ల అలసత్వం, నిర్లక్ష్యం ప్రదర్శించడం వలన ప్రజల్లో ఈ చట్టం పట్ల చులకన భావానికి గురవుతున్నదని, సమాజంలో విశ్వసనీయత కోల్పోతుందని అన్నారు.చాలా కేసులు పెండింగ్లోనే ఉన్నాయని, జస్టిస్ పున్నయ్య కమిషన్ నివేదిక ప్రకారం ప్రతి నెల జరగాల్సిన సివిల్ రైట్స్ డెలు జరగడం లేదని ప్రత్యేక కేసు నెంబర్, ప్రత్యేక కోర్టు ఉన్న సంవత్సరాల తరబడి నిరీక్షనే తప్ప పరిష్కారం జరగని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మొక్కుబడి సమావేశాలు మానీ ఆసమావేశంలో లేవనెత్తిన అంశాలను ఎన్నిటిని పరిష్కరించారు..? అవి ఏ పరిస్థితుల్లో ఉందో మానిటరింగ్ చేసి న్యాయం చేయాల్సిన బాధ్యత అధికారులదని గుర్తు చేశారు.ఎస్సీ,ఎస్టీ కేసులను తక్షణమే పరిష్కరించాలని, దళితుల భూములు ఆక్రమణకు, అన్యాక్రాంతానికి గురికాకుండా చూడాలని, ఇచ్చే నష్ట పరిహారం తక్షణమే బాధితులకు అందేలా చూడాలని అన్నారు.దళితులకు ఇచ్చే మూడెకరాల భూమి వ్యాల్యూ ప్రభుత్వం నిర్ణయించిన ధరను పెంచి దళితులకు అందించాలని, జిల్లా అంబేద్కర్ భవన ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.పలు కీలక సమస్యల మీద ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కి ఎమ్మార్పీఎస్ పక్షాన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.వినతి పత్రం అందించిన దాంట్లో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పైసా రాజశేఖర్ మాదిగ, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి రవీందర్, ఎమ్మెస్ పి జిల్లా నాయకులు నిర్మల భాస్కర్, గువ్వల రవి, ఎమ్మార్పీఎస్ నాయకులు తుర్కపల్లి అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ వ్యాఖ్యలు సీఎం స్థాయిని దిగజార్చేలా ఉన్నాయి



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

.రాష్ట్ర ప్రజల పరువు పోయేలా రేవంత్ ఉపన్యాసాలుఉన్నాయిరేవంత్ వ్యక్తిగా పరువు పోగొట్టుకుంటే ఫర్వాలేదు తెలంగాణ సీఎం గా పరువు పోతే ఎవరికి నష్టంఎవరో రాసిచ్చిన పాఠం చదవడం రేవంత్ మానేస్తే మంచిదిసీఎం వ్యాఖ్యలుబాధ్యతారాహిత్యంగా ఉన్నాయితెలంగాణా ఆదాయం పెంచింది కేసీఆర్2014 బడ్జెట్ ఇప్పటి బడ్జెట్ చూస్తే ఎవరు ఆదాయం పెంచారో తెలుస్తుందిఅప్పులు మంత్రుల జేబులో నుండి కూడబెట్టిన ఆదాయం నిలబడితే చాలు420 హామీలొద్దు, కనీసం కేసీఆర్ ఇచ్చిన పథకాలైనా ఇస్తే చాలనిప్రజలుకోరుతున్నారురాష్ట్ర ఆదాయం , అప్పుల పై చర్చకు సిద్ధమేసెక్యూరిటి లేకుండా సీఎం మూసీ ప్రాంతంలో తిరిగి చూపించాలిమూసీ కూల్చివేతల తరవాత సెక్యూరిటీ పెంచుకుని ప్రగల్బాలు పలుకుతున్నారు ఆశోక్ నగర్ నిరుద్యోగుల వల్లే రేవంత్ కి అధికారంఇప్పుడు అశోక్ నగర్ పేరు వింటే రేవంత్ కి భయమేస్తోందిఅశోక్ నగర్ లో పోలీస్ నిర్బంధం దేనికియువత ఆవేశం ఇలానే కొనసాగితే తెలంగాణ మొత్తంఅశోక్ నగర్లే.అవుతాయినిర్బంధం పెట్టె బదులు అనుమానాలు నివృత్తి చేయండికాంగ్రెస్ సీనియర్లే సీఎం ఏకపక్షంగా వెళుతున్నారనిఅంటున్నారుఇప్పటికే ప్రజల నుండి దూరమౌతున్న రేవంత్ దూకుడు మానకపోతే పార్టీకి దూరం అవుతావు మీడియా సమావేశంలో మాజీ ఎంపీపీ నెమ్మది బిక్షం, బిఆర్ఎస్ నాయకులు ఉప్పల ఆనంద్, నాయకులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో సిమెంటు పరిశ్రమ నెలకొల్పవద్దని అదనపు కలెక్టర్‌కు వినతి





**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేటలో ఆదానీ గ్రూపు నిర్మించబోయే అంబుజా సిమెంట్ పరిశ్రమను ఏర్పాటుచేసి ప్రజల ప్రాణాలు తీయొద్దని రామన్నపేట అఖిలపక్షాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వెన్ షాలోమ్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ ప్రజారోగ్యాన్ని పర్యావరణాన్ని దెబ్బతీసే సిమెంటు పరిశ్రమ మూలంగా భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని చుట్టూరా 12 గ్రామాల పై దీని ప్రభావం పడుతుందని రైతాంగం తీవ్రంగా నష్టపోతారని వాపోయారు ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకొని ప్రజలకు నష్టం కలిగించే కాలుష్య పరిశ్రమను అరికట్టడం కోసం చర్య తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పర్యావరణ పరిరక్షణ వేదిక కో కన్వీనర్ ఎండి రెహన్, సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, బిజెపి మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, మాజీ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీ రాజ్, మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ ,మడూరి ప్రభాకర్ రావు ,రాయిని రమేష్ బిఎస్పి నాయకులు మల్లయ్య, మహమ్మద్ జమీరుద్దీన్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఎస్ సి/ఎస్ టి ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులు పండు ఏకగ్రీవ ఎన్నిక

**సంగారెడ్డి అక్టోబర్ 18 ఆక్షిత బ్యూరో:**

జిల్లాలోని ఝరాసంగం మండల ఎస్ సి, ఎస్ టి ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గసమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సమావేశంలో నూతన అధ్యక్షులుగా పండుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా బేగరి శివ చందర్, మండల ప్రధాన కార్యదర్శిగా ధర్మ రాథోడ్, కోశాధికారి నారాయణ, మహిళ కార్యదర్శి కృష్ణవేణి,ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు చవాన్ సుభాన్ సింగ్, ప్రధాన కార్యదర్శి పెద్దాపురం దుర్గయ్య, ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్ర్యమంలో కుర్రి చంద్రశేఖర్, బిట్టు వసంత్ కుమార్ లు తదితరులు పాల్గొన్నారు.







# ఫర్టిలైజర్స్ దుకాణాలను అకస్మిక తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి జి సరిత

**అడవిదేవలపల్లి,అక్షిత ప్రతినిధి:-**

మండల కేంద్రంలోని పురుగు మందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి జి.సరిత ఆకస్మిక తనిఖీ చేసి పురుగు మందుల నిల్వలు,బిల్లు పుస్తకాలు,రిజిస్టర్ లు తనిఖీ చేశారు. నిబంధనల ప్రకారం పురుగు మందులు క్రయ విక్రయాలు జరపాలని,రైతులకు తప్పని సరిగా బిల్లులు ఇవ్వాలని పురుగు మందుల దుకాణాదారులను ఆదేశించారు.ఎవరైనా నిబంధనలు పాటించనిచో వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.



# సెన్సార్ రిమోట్‌తో రైతులను మోసం చేస్తున్న పత్తి వ్యాపారులు

**కమలాపూర్ అక్షిత ప్రతినిధి ( అక్టోబర్ 18 )**

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలోని పంగిడిపల్లి గ్రామానికి చెందిన సానబోయిన అశోక్ అంబాల గ్రామానికి చెందిన గుండ్ర రాజ్ కుమార్ అను ఇద్దరు యువకులు గత కొద్ది కాలంగా ట్రాలి లో ఊర్లలో తిరుగుతూ పత్తి కొనుగోలు చేస్తూ వ్యాపారం చేస్తున్నారు. రైతులను మోసం చేసి సులభంగా డబ్బులు సంపాదించాలనే మూర?త్వమైన ఆలోచన తో రిమోట్




సెన్సార్ కీ తో బరువును తగ్గించే విధంగా ప్లాన్ చేసుకొని రైతులను మోసం చేస్తూ శూనకానందం పొడుతున్నారు. అయితే వంగపల్లి గ్రామానికి చెందిన కొలిపాక కుమారస్వామి అనే రైతు తన వద్ద ఉన్న పత్తిని అమ్మడానికి నిర్ణయించుకున్నాడు. అయితే ఆ గ్రామానికి వచ్చిన పత్తి కొనుగోలు వ్యాపారులకు అమ్ముతుండగా తూకం వేసే సమయం లో బరువు సరిగ్గా చూపించకపోవడం తో గమనించిన రైతు ఇలా వస్తుందేంటి అని ఆ యువకులను ప్రశ్నించి వారి జేబులో వెతకగా రిమోట్ సెన్సార్ కీ ఉంది దానితో వారు ఆపరేట్ చేస్తుంటే పది కిలోల బరువు తగ్గుతుండడం గమనించిన రైతు కమలాపూర్ పోలీసులకు సమాచారం ఇవ్వగా కమలాపూర్ సిఐ హరికృష్ణ తూనికలు కొలతల శాఖ జిల్లా అధికారి శ్రీలతకు సమాచారం అందించగా ఎలక్ట్రానిక్ కాంట తో ఎలా మోసం చేస్తున్నారో ప్రత్యక్షంగా మోసగాళ్ళతో చేసి చూపించి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతు కొలిపాక కూరాస్వామి ఇచ్చిన పిర్యాదు మేరకు ఆ ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోని కేసు నమోదు చేసి ఆటో ట్రాలి ని సీజ్ చేశామని కమలాపూర్ సిఐ హరికృష్ణ తెలిపారు.

# నగేష్ ట్రేడర్స్ ప్రారంభించిన రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నగేష్ ట్రేడర్స్ ను ఎలక్ట్రికల్ షాప్ ఓపెనింగ్ కి ముఖ్య అతిథులుగా రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎన్. వెంకటేశ్వర్లు హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షాపు ఓనర్ కల్లూరి సైదమ్మ నగేష్ లు అతిథులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట పట్టణ మాజీ ఎంపీటీసీ మహమ్మద్ రెహమాన్, మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, కొమ్మాయిగూడెం మాజీ సర్పంచ్ జల్లెల పెంటయ్య, పట్టణ మాజీ సర్పంచ్ మధుబాబు, వర్తక వ్యాపారుల సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర చారి, వర్తక వ్యాపారుల సంఘం నాయకులు వనం బిక్షం, ఎలక్ట్రిషన్ యూనియన్ అధ్యక్షులు ఎటెల్లి శ్రీనివాస్, సిపిఎం నాయకులు బొడ్డుపల్లి వెంకటేశం, జనపాల లక్ష్మణ్, గట్టు ఉపేందర్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యతోనే సమాజంలో గుర్తింపు

## జిల్లా కలెక్టర్‌తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట రూరల్ అక్షిత న్యూస్**



విద్యతోనే సమాజం లో గుర్తింపు వస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట మండలం తాళ్ల ఖమ్మంపహాడ్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడతు విద్యార్థులకి అర్థమయ్యేలా విద్య భోదన చేయాలని,ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని కలెక్టర్ సూచించారు.తదుపరి ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ని, విద్యార్థుల హాజరు రిజిస్టర్ ని, వాటర్ ప్లాంట్ ని పరిశీలించారు అలాగే 7,8,10 తరగతి గదులలోకి వెళ్ళి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, ఆర్ %డ% బి డి ఈ పవన్ కుమార్, ఆర్ ఐ శ్రీధర్, ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు చాంప్ల, ఉపాధ్యాయులు స్వరూప రాణి,బిబి నాంచారి, సంతోషిదేవి తదితరులు పాల్గొన్నారు.

# 45 రోజుల్లో డబుల్ బెడ్ రూమ్ గృహాలలో అన్ని పనులు పూర్తి చేసి పంపిణికి సిద్ధం చేయాలి

## కేసారం ఫేస్ 2 ఇందిరమ్మ కాలనీ లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్‌తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట అక్షిత బ్యూరో**



45 రోజులలో డబుల్ బెడ్ రూమ్ గృహాలలో అన్ని పనులు పూర్తి చేసి లబ్ధిదారులకి పంపిణి చేయుటకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట మండలం కేసారం వద్ద గల ఇందిరమ్మ ఫేజ్ 2 డబుల్ బెడ్ రూమ్ గృహాల సముదాయం ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ గృహా సముదాయం లోని అన్ని గృహాలకు కరెంట్, నీటి వసతి లాంటి అన్ని మౌళిక వసతులు పూర్తి చేయాలని అధికారులకి సూచించారు. వాటర్ సంప్ సెప్టిక్ ట్యాంక్ పనులు యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

# వర్ధన్నపేట ఏసీపీ కార్యాలయమును తనిఖీ చేసిన సిపి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వర్ధన్నపేట పోలీస్ డివిజనల్ కార్యాలయమును వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తనిఖీ చేశారు. శుక్రవారం వర్ధన్నపేట ఏసీపీ కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ , ఏసీపీ నర్సయ్య మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ డివిజనల్ కార్యాలయమునకు సంబంధించిన రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించడంతో పాటు ఏసీపీ దర్యాప్తు అధికారిగా వున్న పెండింగ్ కేసుల వివరాలు, నేరస్తుల అరెస్ట్, కేసుల దర్యాప్తు స్థితి గతులపై పోలీస్ కమిషనర్ ఏసిపిని అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీల్లో భాగంగా డివిజినల్ పోలీస్ అధికారులతో కమిషనర్ ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారుల పనీతీరుపై సమీక్షా జరిపారు. చివరగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ ప్రతిష్టకు భంగం కలిగించే రీతిలో అధికారులు వ్యవహారిస్తే సహించేది లేదని, ప్రజలు పోలీసులపై పెట్టిన నమ్మకానికి తగ్గట్లుగా పనిచేయాలని. ముఖ్యంగా డయల్ 100 నుండి వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు తక్షణమే స్పందించి త్వరితగతిన బాధితులకు సహాయం అందించాలినని, పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్బంగా ఏసీపీ కార్యాలయం ఆవరణలో పోలీస్ కమిషనర్ మొక్కలను నాటారు.ఈ తనిఖీల్లో వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య, వర్ధన్న పేట, పాలకుర్తి సర్కిల్ ఇన్స్ స్పెక్టర్లు శ్రీనివాస్ రావు, మహేందర్ రెడ్డి ఈసారి. ఎస్. ఐ లు రాజు, శ్రవణ్, సృజన్, చందర్, రాంచరణ్ పాల్గొన్నారు.